# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 23, నవంబర్ 2024 16 పేజీలు


## మహిళా సాధికారతకు విహబ్ తోడ్పాటు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలోని మహిళల సాధికారత సాధన కోసం విహబ్ తోడ్పాటు అందిస్తుందని, దీనిని వినియోగించుకొని మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.

# అబ్కారీ శాఖలో అంతా గోప్యమే

## వాహనాల వివరాలు వెల్లడించని అధికారులు





2 లో..

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: అక్కడ అంతా గోప్యమే.. కేవలం ముడుపులు మామూళ్ళు మాత్రమే వినిపిస్తాయి, కనిపిస్తాయి. నిబంధనలు ఉండవు, ఆదేశాలు పాటించడం అంతకన్నా జరగదు. అబ్కారీ శాఖలో వాహనాలు ఏళ్ల తరబడి అవే ఉన్నప్పటికీ వాటి వివరాలను, వాటికి చెల్లించే అద్దెలకు సంబంధించిన సమాచారాన్ని ఇవ్వడానికి అధికారులు మొగ్గు చూపడం లేదు. అసలు కరీంనగర్ మద్యనిషేధ,అబ్కారీ శాఖలో ఏం జరుగుతుంది, ఎందుకిలా జరుగుతుందని విచారణ జరిపే ఉన్నతాధికారులు కూడా కరువయ్యారు. ఎక్సైజ్ శాఖలో తవ్వేకొద్ది అనేక అక్రమాలు, అవినీతి బయటపడుతున్నాయి.



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

2 లో..

క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలి

జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : క్షేత్రస్థాయి సిబ్బంది ప్రత్యేక చొరవతో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను పెంచాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐడివోసి కార్యాలయంలో ప్రోగ్రాం ఆఫీసర్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బస్తీ దవాఖానాలోని వైద్యాధికారులకు వైద్యారోగ్య శాఖ పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

# దద్దరిల్లిన దండకారణ్యం

2 లో..

- బస్తర్ డివిజన్‌లో మరోసారి కాల్పుల కలకలం
- పది మంది మావోయిస్టులు మృతి
- భారీగా ఆయుధాలు స్వాధీనం
- విజయోత్సాహంతో కేరింతలు కొట్టిన భద్రతా బలగాలు
- ఇది సైనికుల విజయం
- ఆపరేషన్ బృందానికి అభినందనలు
- ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ఆపరేషన్ కగార్ పేరుతో దక్షిణ భారతంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో గత సంవత్సర కాలంగా స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలు దండకారణ్యాలను జల్లెడపడుతున్నాయి.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి





మొదటి పేజీ తరువాయి..

ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణలో భాగంగా గర్భవతుల నమోదు కార్యక్రమం 100 శాతం నమోదు చేయాలని,కలెక్టర్ అందరికీ టిడి వ్యాక్సిన్ వేయాలని,నాలుగు ఎఎన్‌సి చెకప్‌లు చేయించి గవర్నమెంట్ హాస్పిటల్స్ నందు డెలివరీలు ప్రోత్సహించాలని అన్నారు.క్షేత్రస్థాయి సిబ్బంది ప్రత్యేక చొరవ చూపి,గర్భిణీలను మొదటి త్రైమాసికంలోని నమోదు చేసి మొదటి నుండి వారికి సరైన మార్గదర్శనం చేస్తూ సేవలు అందించడం ద్వారా నమ్మకాన్ని చూరగొని,ప్రభుత్వ ఆసుపత్రులు,సేవలపై నమ్మకం పెంపొందించి,ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయ్యేలా చూడాలని తెలిపారు.వైద్య అధికారులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతివారం సమీక్షా సమావేశం నిర్వహించి గర్భవతులు నమోదు,గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో డెలివరీలు ఎన్‌సిడి స్క్రీనింగ్ మొదలగునవి అన్ని పారామీటర్స్‌లో సమీక్ష జరపవలెనని ఆదేశించారు.పుట్టిన పిల్లలందరికీ వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు వేయించవలెనని సూచించారు.అభా కార్డు జనరేషన్ చాలా తక్కువగా ఉంది.కావున ఎన్‌సిడి స్క్రీనింగ్ చేసేటప్పుడు,వ్యాధి నిరోధక టీకాలు వేయు సమయంలో అభా కార్డు జనరేషన్ నమోదు చేయవలెనని ఆదేశించారు.పర్యవేక్షకులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ,ఆశ,ఎఎన్ఎంలకు మార్గదర్శనం చేస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటూ,సేవలు పెంపొందించాలని ఆదేశించారు.జాతీయ టిబి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా తొందరగా వ్యాధికిస్తున్న,గుర్తించి సరైన చికిత్స అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని,వ్యాధిగ్రస్తులు,తొందరగా కోలుకునేలా చేయవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ప్రమోద్ కుమార్ తెలిపారు.తెమడను టి.హబ్ వాహనం ద్వారా పంపించి పరీక్ష చేయించాలని సూచించవచ్చు అని తెలిపారు.వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించుటకు,జిల్లాస్థాయి ప్రత్యేక వర్క్ షాప్ ఏర్పాటు చేసి,లాజిస్టిక్,వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు పరచడం జరుగుచున్నదని,జిల్లా వ్యాధి నిరోధక అధికారి డా.ఎ.శ్రీనివాస్ తెలిపారు.రాష్ట్రీయ బాల సంరక్షణ కార్యక్రమం క్రింద జిల్లా లోన్ అన్ని ప్రభుత్వ,ఎడేడ్ పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థులకు,వైద్య పరీక్షలు నిర్వహిస్తూ చికిత్స అందించి అవసరమైతే ఉన్నత ఆసుపత్రులను సిఫారసు చేయడం,కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుపరుచుటకు వాహనాలు జిపిఆర్‌ఎస్ సదుపాయం కలిగించి ట్రాక్ చేయడం జరుగుచున్నదని తెలిపారు.అసంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమం ద్వారా,బిపి షుగర్,క్యాన్సర్,వ్యాధులలో బాధపడుతున్న వారిని తొందరగా గుర్తించుటకు గాను సర్వే నిర్వహించడం,సరియైన చికిత్స అందేలా చూడటం,వాతావరణ మార్పులకు అనుగుణంగా జీవన విధానాల మార్పు గూర్చి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి,చైతన్య పరుచడం జరుగుచున్నది అని జిల్లా అసంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమ అధికారి డా.అర్చన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.ప్రమోద్‌కుమార్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఎ.శ్రీనివాస్, డా.అర్చన,మాతా శిశు ఆరోగ్య కార్యక్రం జిల్లా అధికారి డా.యం జైపాల్‌రెడ్డి,ఎన్‌హెచ్ఎం ప్రోగ్రాం అధికారి తులసి రవీంధర్,ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారి,పర్యవేక్షకులు జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# దద్దరిల్లిన దండకారణ్యం

మొదటి పేజీ తరువాయి..





ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు స్వల్ప సంఖ్యలో పోలీసులు ఇన్‌ఫార్మర్ల నేవంతో సాధారణ పౌరులు, పోలీసులు, మావోయిస్టుల ఘర్షణలో అసువులు బాసారు. 2026 డిసెంబర్ నాటికి దేశంలో మావోయిస్టుల ఉనికి లేకుండా కుకటి వేళ్లతో పీకి పారేస్తామని, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు డిజిపిల సమావేశంలో ఇప్పటికే టార్గెట్ చేసారు. అందులో భాగంగానే గత రెండు మాసాలుగా చత్తీస్‌ఘడ్, ఒరిస్సా, మహారాష్ట్ర ప్రాంతాలలో వరుసగా ఎన్‌కౌంటర్‌లు జరుగుతున్నాయి. అందులో భాగంగానే గురువారం రాత్రి పొద్దు పోయాక స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలకు, మావోయిస్టులకు ఒరిస్సా సరిహద్దులోని దండకారణ్యం శబరి పరివాహక ప్రాంతంలో, అపరేషన్ నిర్వహిస్తున్న పోలీస్ బలగాలకు మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరగగా, ఒక మావోయిస్టు మృతి చెందగా, ఒక పోలీస్ జవాన్‌కు తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు. ఇది ఇలా ఉండగా, శుక్రవారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా కొంట, కిష్టపూరం దండకారణ్యంలో డిఆర్జి, సిఆర్‌పిఎఫ్, స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలకు, మావోయిస్టులకు హోరాహోరిగా జరిగిన ఎదురుకాల్పుల్లో 10 మంది మావోయిస్టులు చనిపోయినట్లు బస్తర్ ఐజి పి సుందర్‌రాజన్ ప్రకటించారు. మృతి చెందిన నక్సల్స్ నుండి ఎకె 47, ఎస్ఎల్ఆర్, మిషన్ గన్లు, పెద్ద మొత్తంలో ఆయుధాలు స్వాదీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎన్‌కౌంటర్ జరిగిన సంఘటన స్థలం బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొరాజుగూడ దంతెస్‌పూరం, నాగారం, బందర్ ప్రదర్ గ్రామాల సరిహద్దుల్లోని గుట్టల్లో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టిన క్రమంలో మావోయిస్టులు తారాస పడినట్లు ఐజి సుందర్‌రాజన్ వెల్లడించారు. సాయంత్రం 4గంటల వరకు ఇరు వర్గాల మధ్య ఇంక ఎదురుకాల్పులు జరుగుతున్నట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. సాయంత్రం పొద్దుపోయే సరికి మృతుల పూర్తి వివరాలు తెలియవల్సి ఉందన్నారు. మావోయిస్టుల మృతదేహాలను స్వాదీనం చేసుకుని, వారిని గుర్తించే పనిలో ఆ ప్రాంతాల గ్రామస్తుల సహకారంతో పోలీస్ బలగాలు నిమగ్నమై ఉన్నట్లు ఐజి సుందర్‌రాజన్ తెలిపారు.



**నక్సల్స్‌ను హతమార్చిన ఆనందంలో జవాన్ల సంబరాలు..** చత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10మంది నక్సల్స్ హతమవడం, వారి ఆయుదాలు స్వాధీనం చేసుకోవడంతో, దండకారణ్యంలో ఇంత కాలం మావోయిస్టుల కోసం అరణ్యాన్ని జల్లెడ పడుతున్న డిఆర్జీ, బస్తర్ పోలీస్ బలగాలు, డిస్ట్రిక్ రిజర్వ్ పోలీస్ బలగాలు విజయం సాదించామన్న ఆనందంలో దండకారణ్యంలో ఆయుదాలు పైకెత్తి పాటలకు డ్యాన్సులు వేస్తూ, సంబరాలు చేసుకున్న దృశ్యాలు సామాజిక మాద్యమాలలో శుక్రవారం సాయంత్రం వైరల్‌గా మారాయి. ఒరిస్సాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒకరు మరణించగా, ఒక పోలీస్ గాయపడ్డాడు. చత్తీస్‌ఘడ్‌లో 10మంది నక్సలైట్లను ఒకసారిగా హతమార్చడంతో ఒక్కసారిగా విజయం సాదించామన్న ఆనందంలో పోలీస్ సంబరాలు జరుపుకున్నారు.

# మహిళా సాధికారతకు విహబ్ తోడ్పాటు

మొదటి పేజీ తరువాయి..



శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వి హబ్ ప్రతినిధులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి సమావేశం అయ్యారు. మహిళా సంఘాలచే ఏర్పాటు చేసే చిన్న, కుటీర పరిశ్రమలు, వాటి ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడం, లాభసాటిగా మహిళలు వ్యాపారం చేయడానికి అవసరమైన శిక్షణ తదితర అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వి హబ్ ప్రతినిధులు సీతా, జహీద్ అక్తర్ షేక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# అబ్కారీ శాఖలో అంతా గోప్యమే

మొదటి పేజీ తరువాయి..

**వాహనాలకు ఎంత అద్దె చెల్లిస్తున్నారు:**

కరీంనగర్ జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులకు ఎన్ని వాహనాలు నడుస్తున్నాయి... వాటికి ప్రతి నెల ఎంత అద్దె చెల్లిస్తున్నారనే సమాచారం కూడా ఇవ్వని దుస్థితి ఆ శాఖ లో నెలకొంది...చెల్లిస్తున్న అద్దెలు ఎవరి జేబులోకి వెళ్తున్నాయి...వాహనాలు అద్దెకు పెట్టిన వారిలో ఎక్సైజ్ అధికారుల అనుచరులు ఎవరు అనే విషయం తేలాల్సి ఉంది... జిల్లాలోని ఐదు సర్కిల్స్ పరిధిలో అసలు ఎన్ని వాహనాలు ఉన్నాయి అనే విషయం అధికారులు బయటకు రాకుండా జాగ్రత్త పడుతున్నట్లు తెలుస్తోంది.. అందుకే వాటి వివరాలు వెల్లడించకుండా కాలయాపన చేస్తున్నట్లు సమాచారం... కరీంనగర్ జిల్లా పరిధిలో ఎంతోమంది నిరుద్యోగులు ఉన్నారు,వారికి వాహనాలే లేనట్టు, ఇతర జిల్లాల వాహనాలు పెట్టుకొని కార్యకలాపాలు నిర్వహించడం వెనుక ఉన్నా ఆంతర్యమేమిటో అధికారులే సమాధానం చెప్పాలి...

**వాహనాల వివరాలు ఏక్కడ:**

ఎక్సైజ్ వాహనాల ఎవరికి సంబంధించినవి అనే విషయాలపై అధికారులు గోప్యత పాటించడం అనేక అనుమానాలకు తావిస్తుంది.. అసలు ఈ వాహనాల యజమానులు ఎవరు.... వారి వెనుక ఉన్న అధికారులు ఎవరు అనే ప్రశ్నలకు వారే సమాధానం చెప్పాలి మరి...ఒకే వాహనాలు ఏండ్ల తరబడి నడవడం వెనుక ఎవరి హస్తం ఉంది, ఎవరు అందులో కీలక పాత్ర పోషిస్తున్నారో అధికారులకే తెలియాలి... కరీంనగర్ జిల్లా ఎక్సైజ్ శాఖలో వాహనాల విషయమే కాదు అనేక విషయాల్లో జరుగుతున్న అవినీతి,అక్రమాలు,మామూళ్ల దందాపై ఉన్నతాధికారులు విచారణ జరిపితే, అసలు నిజ నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది...ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకుంటరా లేక వారికి వచ్చే ముడుపులు వస్తున్నాయి,మాకెందుకని ఊరుకుంటారా అనే విషయంపై సమాధానం వారే చెప్పాలి...కరీంనగర్ జిల్లా ఎక్సైజ్ వాహనాల వివరాలు,వాటి అద్దె చెల్లింపుల విషయంపై జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారిని అడిగితే, ఎటువంటి స్పందన లేకపోవడం గమనార్హం.






# సిసిఐ కొనుగోలు కేంద్రంలోనే పత్తి విక్రయించాలి

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామ పరిధిలోని శాతవాహన జమ్మింగ్ అండ్ ప్రెస్సింగ్ మిల్లులో సిసిఐ కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సందర్బంగా వెల్గటూర్ ధర్మపురి పెగడపల్లి మండలాల పరిధిలోని రైతులు ఉద్దేశించి ధర్మపురి నియోజకవర్గం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ సిసిఐ కొనుగోలు కేంద్రంలోనే విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఆయన సూచించారు. జిల్లా పరిధిలో ఒక పత్తిమిల్లును సిసిఐ కొనుగోలు కేంద్రంగా ప్రభుత్వం నోటిఫై చేసిందన్నారు. శుక్రవారం నుండి సిసిఐ ప్రకటించిన ధరలు 8 శాతం తేమ పత్తి ధర రూ.7521, అలాగే 9 శాతం తేమ ధర రూ.7471 పత్తి తేమ శాతం 8 నుండి 12 శాతం ఉండాలని ప్రభుత్వం ప్రకటించిన ధర చెల్లిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, కమిటీ పాలకవర్గ సభ్యులు, ఉమ్మడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, వెల్గటూర్ మాజీ సర్పంచ్ మెరుగు మురళి, ఉమ్మడి మండల స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీల ఐక్యతతో ఆర్థిక సహాయం

**- తండ్రి మరణం, అనారోగ్యంతో పుట్టిన నెలలు నిండని చిన్న పాప**

**- చిన్నారి హాస్పిటల్ ఖర్చులకు దాతల సహాయం కోసం ఎదురుచూపు**

బీర్‌పూర్, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పద్మశాలి ఆడబిడ్డకు అండగా కులస్తులంతా ఏకమై ఐక్యంగా ఆర్థికసాయం అందించి ఐక్యతను చాటుకున్నారు. తుంగూర్ గ్రామానికి చెందిన ఆడేపు నర్సయ్య కూతురు రచన(సాహితి)ని వెనుగుమట్ల గ్రామానికి చెందిన వెంకటేష్ అనే యువకుడితో వివాహం కాగా ఆర్థిక పరిస్థితులతో రెండు నెలల క్రితం ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు. అప్పటికే రచన పూర్తి నెలలు నిండని చిన్న పాపకు జన్మనివ్వడంతో పాప అనారోగ్యంతో జన్మించింది. ఆర్థిక పరంగా ఇబ్బందులతో ఏం చేయాలో దిక్కుతోచక తన పుట్టింటికి వస్తే రచన తల్లి మతిస్థిమితం లేని స్థితిలో, తండ్రి ఆటో డ్రైవర్ అంతంత మాత్రమే ఆర్థిక సంపాదన కలిగిన పరిస్థితిలో ఉన్నారు. నెలలు నిండని చిన్నారి హాస్పిటల్ ఖర్చులు వారానికి రూ.5-10 వేలు కట్టుకొనే పరిస్థితి లేకపోవడంతో తుంగూర్ గ్రామ పద్మశాలి కులస్తులంతా కలిసి చిన్న పాపకు అండగా నిలబడడం కోసం కులస్తులతో, మిత్రులతో కలిసి చిన్న పాప హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం రూ.65 వేలు కులపెద్దల చేతుల మీదుగా రచన పాప తండ్రికి అందించారు. ఈ సందర్భంగా కుల పెద్దలు మాట్లాడుతూ ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి పాపకు అండగా నిలవాలని,







సాహితి ఫోన్‌పే నెంబర్ 7893143455 కి పంపించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీర్‌పూర్ మండల పద్మశాలి అధ్యక్షుడు ఆడెపు రవి, ఆడేపు తిరుపతి, మిట్టపల్లి శ్రీనివాస్, అజయ్, ఆడేపు లక్ష్మణ్, కొల్లూరి ప్రభాకర్, సంకటాల జలపతి పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీ పట్టివేత

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీ ని పట్టుకుని ,లారీ యజమాని, డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు మెటుపల్లి సిఐ నిరంజన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే..గురువారం అర్ధరాత్రి రాత్రి సమయంలో మెట్పల్లి పోలీసులు , రెవెన్యూ సిబ్బంది కలిసి పట్టణంలోని బస్ డిపో వద్ద వాహనములు తనిఖీ చేస్తుండగా, కోరుట్ల వైపు నుండి టిఎస్ 18 టి 8019 నంబర్ గల లారీ లో అనుమతి లేకుండా ఇసుక నింపుకొని రాగా, ఈ విషయమై డ్రైవర్ భూమయ్య ను విచారించగా..ఆర్మూర్ కు చెందిన రజనీకాంత్ రెడ్డి వద్ద లారీ డ్రైవర్ గా పనిచేయుచున్నానని, గత కొంత కాలం నుండి ఎలాంటి అనుమతి లేకుండా కథలాపూర్ శివారులో నుండి ఇసుకను లారీలో నింపుకొని నిజామాబాద్, పరిసర ప్రాంతాలలో ఎక్కువ ధరకు అమ్ముచున్నాడని తెలిపాడని, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫిర్యాదు మేరకు లారీ ని పోలీస్ స్టేషన్ కు తరలించి, లారీ డ్రైవర్ పై, ఓనర్ పై కేసు నమోదు చేసి, కోర్టులో తదుపరి విచారణ నిమిత్తం హాజరు పరుచనున్నట్లు సిఐ తెలిపారు. ఇసుక రవాణాకు అనుమతి లేనందున తగు చర్య తీసుకొనుట కొరకు మైనింగ్ వారికి పంపబడునని సిఐ పేర్కొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న రైతులు

కొనరావుపేట ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామంలో మూల వాగు నుండి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను రైతులు అడ్డుకున్నారు. శుక్రవారం గ్రామ శివారులో గల మూలభాగం నుంచి తీసుకపోతున్న ట్రాక్టర్లను రైతులు అడ్డుకొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతుల పేరుతో ఇసుక పర్మిషన్లు ఇస్తే భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయి, వ్యవసాయ బావులు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులు తమ గ్రామం నుండి ఇసుక తీయద్దని కోరినప్పటికీ, గ్రామం నుండి ఇసుకకు పర్మిషన్ ఇవ్వడం సరికాదన్నారు. దీంతో ఇసుక ట్రాక్టర్లను అడ్డుకొని మరోసారి గ్రామానికి వస్తే ట్రాక్టర్లు వదలమని రైతులు హెచ్చరించారు.

## జ్వరంతో 13 ఏళ్ల బాలుడు మృతి

భీమారం, ప్రభాతవార్త :



జ్వరంతో బాధపడుతూ బాలుడు మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బిజెపి మేడిపల్లి మండల అధ్యక్షుడు ముంజ శ్రీనివాస్‌గౌడ్ తమ్ముడు ముంజ జలంధర్ గౌడ్ కుమారుడు ముంజ రిషి(13) కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతుండటంతో గత కొంత కాలంగా జగిత్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. అయితే గురువారం రాత్రి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం జగిత్యాలలోని ఆసుపత్రికి తీసుకొని వెళ్లే మార్గమధ్యలోనే మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

పభాతవార్త ఎలిగేడు :

ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామానికి చెందిన నర్నేని గోపాల్ రావుకు చెందిన ఇల్లు శుక్రవారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు ఇంట్లో వారు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లిన తర్వాత విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో విలువైన వస్తువులు ఫ్రిడ్జ్ టీవీ కూలర్ లక్ష రూపాయల నగదు బంగారం పూర్తిగా కాలిపోయినట్లు బాధితుడు గోపాల్ రావు తెలిపారు ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు

## కేడీసీసీ బ్యాంక్ డిపాజిట్లతో అధిక లాభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

కేడీసీసీ బ్యాంకు నందు డిపాజిట్లు చేయడం ద్వారా మిగతా బ్యాంకుల కన్నా అధిక లాభం సమకూరుతుందని బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో బ్యాంకు సిబ్బందితో కలిసి బ్యాంక్ అందించే బెనిఫిట్ బ్రోచర్లతో గ్రామంలో ప్రచారం నిర్వహించారు. సహకార బ్యాంకులో మిగతా బ్యాంకుల కంటే అధికంగా వడ్డీ చెల్లిస్తుందని ప్రతి ఒక్కరూ బ్యాంకులో డిపాజిట్ చేసి బ్యాంక్ అందించే అధిక వడ్డీని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల కేంద్రంలోని పలు వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. సహకార బ్యాంకులో డిపాజిట్లపై ఇన్సూరెన్స్ భద్రత, లాకర్స్ సౌకర్యం కల్పిస్తుందని వివరించారు.

# నేరాలు-దారుణాలు

## కొండగట్టు వద్ద ఎదురెదురుగా రెండు లారీలు ఢీ

**-క్యాబిన్ లో ఇరుక్కున్న డ్రైవర్లను రక్షించిన పోలీసులు**

మల్యాల ప్రభాతవార్త



కరీంనగర్-జగిత్యాల ప్రధాన మార్గంలోని కొండగట్టు దిగువ స్టేజి సమీపంలో శుక్రవారం తెల్లవారు జామున రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి, ఈ ప్రమాదంలో లారీల ముందు భాగాలు నుజ్జు నుజ్జు అయ్యాయి, కరీంనగర్ నుంచి మార్బుల్ లోడుతో జగిత్యాల వైపు వెళ్తున్న రాజస్థాన్ కి చెందిన లారి, జగిత్యాల నుండి పత్తి లోడుతో కరీంనగర్ వైపు వెళ్తున్న లారీ ఎదురెదురుగా అతివేగంతో ఢీకొని ఈ ప్రమాదం జరగ గా, రెండు లారీల డ్రైవర్లు క్యాబిన్ లో చిక్కుక పోయారు, సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెంటనే చేరుకొని క్యాబిన్ లో ఇరుక్కున్న డ్రైవర్లను అగ్నిమాపక దళం సిబ్బంది, పోలీసులు ,స్థానికులు కలిసి అతి కష్టం మీద బయటకు తీశారు, ఈ ప్రమ్మాద లో తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్లు దేవిలాల్ ,వీరయ్య లను108 అంబులెన్స్ లో వెంటనే జగిత్యాల ఆస్పత్రికి తరలించారు, కాగా వీరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది, ఇదిలా ఉండగా, ప్రధాన మార్గంలో రెండు లారీలు ఢీకొని భీభత్సంగా మారగా, కరీంనగర్ నిజామాబాద్ వైపు వెళ్లే మార్గం లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది, పోలీసులు క్రేన్, జెసిబిల సహాయం తో వాహనాలను ట్రాఫిక్ క్లియర్ చేయించారు,

## ఘాట్ రోడ్డుపై అదుపుతప్పి స్తంభాన్ని ఢీకొన్న ఆటో

మల్యాల ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు దేవస్థానం కు శుక్రవారం దర్శనంకు వచ్చిన మందమర్రికి చెందిన భక్తులు ఆటోలో తిరుగు ప్రయాణం కాగా, ఘాట్ రోడ్డుపై వారు ప్రయాణిస్తున్న ఆటో అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బోల్తా పడింది, ఆటో బ్రేక్లు ఫెయిల్ కావడం వలన అదుపుత ప్పి, గతంలో బస్సు బోల్తా పడిన మూలమలపు వద్ద ఆటో ప్రమాదానికి గురైంది, సంఘటన విషయం తెలుసుకున్న మల్యాల పోలీసులు జెసిబి సహాయం తో ఆటోను తొలగించి, స్వల్పంగా గాయపడ్డ భక్తులను ఆస్పత్రికి తరలించారు

## సిగరెట్ తాగొద్దన్నందుకు పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య

కొనరావుపేట ప్రభాత వార్త:



పదో తరగతి చదువుతున్న విద్యార్థిసిగరెట్ తాగగా తల్లిదండ్రులు మందలించడంతో ఈ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం... కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన అలువాల శ్రీనివాస్‌అంజవ్వల రెండో కుమారుడు. వెంకటేశ్(16) స్థానిక పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. గత కొద్ది రోజుల క్రితం వెంకటేశ్ సిగరెట్ తాగుతుండగా చూసిన తల్లిదండ్రులు మందలించారు. దీంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించగా కుటుంబసభ్యులు చికిత్స చేయించారు. అప్పటినుంచి ఎవరితోని సరిగా మాట్లాడక దిగులుగా ఉంటున్నాడు. అదే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని శుక్రవారం ఇంట్లోనే ఫ్యాన్కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు ఎస్సై కే. ప్రశాంత్రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు


## జిల్టన్ స్టిక్స్ పేల్చిన ఇద్దరి అరెస్ట్

కొనరావుపేట ప్రభాత వార్త

ఎలాంటి అనుమతులు లేకుండా పంట పొలాల్లో జిల్టన్ స్టిక్స్ పేల్చిన ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లాలోని కోనరావుపేట మండలం ఎగ్లాసుపూర్ గ్రామంలో రైతు పంట పొలంలో ఉన్న బండరాయలను తీసేందుకు, యాదాద్రి జిల్లాకు చెందిన శంకర్, గంగయ్యలు అనుమతులు లేని జిల్టన్ స్టిక్స్ లతో పేల్చివేశారు. ఆ భారీ శబ్దాలకు గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. ఈ విషయం పోలీసులకు సమాచారం అందించడంతో, సంఘటన స్థలానికి చేరుకొని శంకర్ గంగాయ్యను అరెస్టు చేసి నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కంది తిరుపతిరెడ్డి

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**
హుస్నాబాద్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సుందరగిరి గ్రామ వాస్తవ్యులైన కంది తిరుపతిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు 18 మంది సభ్యులతో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం శుక్రవారం రోజున ఉత్తర్వులు జారీ చేసింది. హుస్నాబాద్ మార్కెట్ పరిధిలో హుస్నాబాద్, చిగురుమామిడి, అక్కన్నపేట మండలాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా చిగురుమామిడి మండలానికి చైర్మన్ పదవి వరించింది. అలాగే చైర్మన్ పదవి దక్కడంతో బాటు మండలంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులైన మహిళా నాయకురాలు ఒరుగంటి భారతి దేవి, ఎండి కుతుబుద్దీన్, బొడిగె పర్శరాములు తో బాటు తేరాల మారుతి నలుగురికి మార్కెట్ కమిటీలో సభ్యులుగా అవకాశం కల్పించారు. చిగురుమామిడి మండలానికి చైర్మన్ పదవి దక్కడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన చైర్మన్ గా నియమితులైన కంది తిరుపతి రెడ్డికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, తాజా మాజీ



ప్రజాప్రతినిధులు, మండల వివిధ శాఖల అధికారులు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ అంటే ఎనలేని అభిమానం, గౌరవంతో వీరాబీమానిగా మారిన తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ మారకుండా, వీడకుండా, ఆత్మ విశ్వాసం చెక్కు చెదరకుండా పార్టీని నిరంతరం అభివృద్ధి పథం లో నడిపించడం లో తన వంతు తాను పోషించిన పాత్ర పార్టీలో తగిన గుర్తింపు పదవి రావటానికి కారణం అయిందని పార్టీ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## చత్తీస్గడ్ ఎన్కౌంటర్ పై సిట్టింగ్ జడ్జి విచారణ జరిపించాలి

**శంకరపట్నం ప్రభాతవార్త:**
చత్తీస్ఘడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా కుంట పరిధిలో జరిగినట్లు చెప్పబడుతున్న ఎన్కౌంటర్ పచ్చి బూటకమని సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు శుక్రవారం కరీంనగర్ జిల్లా లోని శంకరపట్నం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు చతిస్గడ్ రాష్ట్రంలో జరిగిన పదిమంది ఎన్కౌంటర్ పై సుప్రీం కోర్ట్ సెట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కనుసన్నలోనే ఎన్కౌంటర్లు జరుగుతున్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టి నిర్ణయంతో దేశంలో అందరికీ తిండి. గుడ్డ. గూడు. వైద్యం. అందరికీ పని దొరికితే నక్సలైట్ల తో కలిసి అడవిలో బ్రతకడానికి ఎవరు ఇష్టపడరని చెప్పారు. దోపిడి ఉన్నంతకాలం నక్సలైట్ల కార్యకలాపాలు సాగుతూనే ఉంటాయని నక్సలైట్లది శాంతిభద్రతల సమస్య కానే కాదని సుప్రీంకోర్టు సూచించిందని వెంకటస్వామి వివరించారు. నిపుణులు మేధావులు ప్రజాస్వామ్య వాదులు సూచనల మేరకు దేశంలోని పాలన సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా చూడాలని స్పష్టం చేశారు. సిపిఐ ఎం ఎల్ మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాల్సిన అవసరం ఎంతో ఉందని వెంకటస్వామి అన్నారు.

## గురుకుల క్రీడాకారులను అభినందించిన ప్రిన్సిపాల్

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు ఇటీవల నిర్వహించిన పదవ జోనల్ స్థాయి క్రీడలలో ప్రతిభను కనబరిచి గెలుపొందిన క్రీడాకారులను పాఠశాల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం అభినందించారు. శుక్రవారం మండలంలోని దేవంపల్లి గురుకుల పాఠశాలలో సమావేశం నిర్వహించి క్రీడాలో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకు వచ్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ జగన్నాథం మెడల్స్, మెమొంటోలను బహుకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేవంపల్లి విద్యార్థులు పదవ జోనల్ క్రీడలలో వివిధ పోటీలలో పాఠశాల గురుకుల విద్యార్థులు గెలుపొంది, పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారాని, రాబోయే రోజుల్లో విద్యార్థులు క్రీడాల్లో మరింత రాణించి జాతీయస్థాయిలో పేరు తీసుకువచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సేవ రత్న అవార్డు గ్రహీత సీనియర్ స్వేరో, మొగురం రమేష్ ను పాఠశాల ప్రిన్సిపాల్ జగన్నాథం ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కొమురయ్య, రబియా, ఉపాధ్యాయులు శ్రావ్య, టీచర్లు చారి, ఆంజనేయులు, బాబు, పి ఈ టి లు శివప్రసాద్, ప్రవీణ్, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సేవ రత్న అవార్డు గ్రహీత మొగురం. రమేష్, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు రెనుకుంట ,బాబు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ , విద్యార్థులు

## పేదలకు ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలి

**శంకరపట్నం ప్రభాతవార్త**



పేద ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి పంపిణీ చేయాలని శుక్రవారం తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన ధర్మసమాజ్ పార్టీ మండల మండలాధ్యక్షుడు తాళ్లపల్లి సురేష్ డిమాండ్ చేశారుబీసీ ఎస్సీ ఎస్టీ ఈబీసీ ప్రజలకు ప్రభుత్వ మిగిలిన భూమిని పంపిణీ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాళ్ల నరేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ పేద ప్రజలకు విద్యా వైద్యం ఉపాధి ఇల్లు భూమి అనే ఐదు డిమాండ్లు పరిష్కరించాలని ఐదు రిమాండ్లకు బడ్జెట్లో కేటాయింపులు చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల అధ్యక్షుడుయమునూరి ప్రశాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, కోశాధికారి అన్నారం బాబు, నరసయ్య, నవీన్ సురేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన బడి పనులు పరిశీలించిన నాబార్డు మేనేజర్

**బుగ్గారం, ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి పనులను శుక్రవారం నాబార్డు డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ మేనేజర్ దిలీప్ చంద్ర, జిల్లా సెక్టోరల్ అధికారి సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్బంగా వారు పాఠశాలలోని డిజిటల్ తరగతి గదులు, త్రాగునీరు వసతి, మొదలగు వాటిని పరిశీలించారు. మూడు డిజిటల్ తరగతి గదులలో ఏర్పాటు చేసిన ఇంటరాక్టు ఫ్లాట్ పానెల్ బోర్డులను పరిశీలించారు. సందర్బంగా ఆయన మాట్లాడుతూ దృశ్య, శ్రవణ బోధన ద్వారా విద్యార్థులు పాఠాలను సులభంగా అవగాహన చేసుకోగలుగుతారని అన్నారు. పాఠశాలలో మెరుగుపర్చాల్సిన మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోహన్‌రెడ్డి, సిఆర్పి పురుషోత్తం,

## మండల కేంద్రంలో విరబూసిన ఆణిముత్యాలు

**బుగ్గారం, ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం బీర్సాని గ్రామంలో జక్కుల శ్రీనివాస్ లక్ష్మిల కుమార్తె జక్కుల ఉష జూనియర్ లెక్చరర్‌గా ఎంపికయ్యారు. జెడ్పిహెచ్ఎస్ వెల్గటూర్ ఎస్ఆర్ కాలేజీ కరీంనగర్ డిగ్రీ ఉమెన్స్ కాలేజి కోటి పీజి ఉస్మానియా మెయిన్ క్యాంపస్ హైదరాబాద్ చదివి ఉద్యోగాన్ని సాధించారు. అమ్మ నాన్నతో పాటు గ్రామస్తులు బంధువులు అభినందించారు.

## తప్పులు దొర్లకుండా డాటా ఎంట్రీ చెయ్యాలి

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**
సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ నమోదులో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. గొల్లపల్లి మండల పరిషత్ ఆఫీసులో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ ప్రక్రియను ఆర్డీవోతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. డాటా ఎంట్రీలో ఎదురవుతున్న టెక్నికల్ ప్రాబ్లమ్స్ గురించి ఆపరేటర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న ఎంజెపి గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాల తరగతి, వంట గదులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాల గూర్చి విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి భోజనం చేశారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ప్రిన్సిపల్‌కు సూచించారు.

# కోరుట్ల వార్త



## ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

**కోరుట్ల, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1వ తేదిన మాల మహానాడు ఆధ్వర్యంలో మాలలు సింహ గర్జనను విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ రూపొందించిన పోస్టర్‌ను అంబేడ్కర్ మాల మహానాడు మండల క మిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరిగే సింహగర్జనకు మండలంలోని అన్ని గ్రామాల నుండిమాలలు అధిక సంఖ్యలో పాల్గొని హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ జిల్లా నాయకులు కాయితి శంకర్, మెట్టు దాస్, నాయకులు వేల్పుల ప్రమోద్, గంగాధర్, దామెర రాజయ్య, శ్యాం, రాకేష్, వంశీ, మధు, రవితేజ, శేఖర్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా రుద్ర శ్రీనివాస్

**కోరుట్ల, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సంఘ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ టీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి అభినందనలు తెలుపుతున్నానని, సంఘ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## మేడిపల్లి మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నికలు

**మేడిపల్లి, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల నిర్మాణ కమిటీ ఇంచార్జీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ నక్క సతీష్ ఆధ్వర్యంలో మహిళా సంఘం భవనంలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్సీ జిల్లా అధ్యక్షుడు దుమల గంగారాం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలో జరిగినటువంటి ఉమ్మడిగా జిల్లా సమీక్షా సమావేశంలో తీసుకున్నటువంటి నిర్ణయంలో భాగంగా నూతనంగా మండల కమిటీ ఏర్పాటు చేసిన రానున్న రోజుల్లో ఎమ్మార్పీఎస్‌ని బలోపేతం చేసి మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టడానికి మేడిపల్లి మండల పూర్తి స్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలాధ్యక్షుడు చెప్యాల రాజేష్, గౌరవాధ్యక్షులు దోనిపాల శంకర్, అధికారి ప్రతినిధిగా చిట్యాల రాజేందర్, ఉపాధ్యక్షులుగా పోడేటి సామ్యూల్, ప్రధాన కార్యదర్శిగా మకిలి సురేష్, సంయుక్త కార్యదర్శిగా దుమ్మ శ్రీనివాస్, ఎంఎస్సీ మండల ఇంచార్జీ అంతడుపుల విజయ్‌కుమార్‌తో పాటూ 10మంది సభ్యులతో కమిటీ ఎన్నుకొని నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం మండలాధ్యక్షుడు బంగారు దీపక్, నాయకులు పాలెపు రమేష్, ఆనంద్, రాకేష్, ప్రణయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలి

**. విద్యాలయాల ఆకస్మిక తనిఖీలో**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..**

**తంగళ్లపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త**

రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ఆహార పదార్థాల నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారించి , విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని ప్రిన్సిపాల్ లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ళ లోని తెలంగాణ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యాలయం ఆవరణలో పరిశుభ్రత పనులు పరిశీలించారు. అనంతరం కిచెన్ లోకి వెళ్లి, కూరగాయలు, పండ్లు ఇతర పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. పలు కూరగాయలు, పండ్ల నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్ళారు. ఉపాధ్యాయురాలు పాఠాలు బోధిస్తుండగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులను పలు అంశాలపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వారి సందేహాలు నివృత్తి చేశారు. నర్సింహులపల్లి, తంగళ్లపల్లి లోని ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పై ఆరా తీశారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ అంశాల్లో నిష్ణాతులను చేయాలని సూచించారు. స్థానిక



అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి, విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ఇక్కడ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# సన్నరకాలు పండించిన రైతులకు బోనస్ డబ్బులు ఖాతాలో జమ

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**

జగిత్యాల మండలం రూరల్ గ్రామం వెల్దుర్తి ఐకెపి కొనుగోలు కేంద్రంలో సన్నరకాలు పండించిన రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్టుగానే రైతుల ఖాతాల్లో 500 బోనస్ డబ్బులు జమ కావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతులు సిఎం రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తంకుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఐకెపి ఎపియం మాట్లాడుతూ వెల్దుర్తి ఐకెపి కేంద్రానికి ఎక్కువ సన్న రకాల ధాన్యం రావడం జరిగిందని ఇప్పటి వరకు 928 క్వింటాళ్ల కొనుగోలు చేయగా 428 క్వింటాళ్ల ధాన్యంకి కనీస మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ రావడం సంతోషంగా ఉందని రైతులు కూడా ఆనందంగా ఉన్నారని రైతులు మద్య దళారులను నమ్మకుండా కొనుగోలు కేంద్రాల్లోనే దాన్యాన్ని అమ్మి గిట్టుబాటు ధర బోనస్ పొందాలని అన్నారు. ఈ సందర్భంగా రైతులు మిఠాయిలు పంచి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపియం వి.గంగాధర్, ఏఇవో రమ్య, సిసి మరియ, విఓఏ జల, రైతులు చిన్న గంగరాజాం, మల్లయ్య, రెడ్డి రాజాం, గట్టు మల్లయ్య, బుజ్జమ్మ కేంద్ర నిర్వాహకులు పలువురు రైతులు పాల్గొన్నారు.

# జవ్వాజి శంకర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :**

జగిత్యాల పట్టణంలో ఎంపిడివో ఆఫీస్ దగ్గర ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి కంకనా బద్దులైనారు. కరీంనగర్ నుండి వేములవాడ రాజన్న సన్నిధికి ఈనెల 27,28 తేదీలలో మహా పాదయాత్రకు పిలుపునిచ్చారు. ఈ పిలుపును అందుకొని జగిత్యాల జిల్లా పోస్టర్‌ను ఆవిష్కర్కరణ చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు జవ్వాజి శంకర్ మాట్లాడుతూ మేనిఫెస్టోలో పెట్టిన ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఈ మహాపాదయాత్రకు జగిత్యాల జిల్లా నుండి 200 ఉద్యమకారుల చీమ శ్రీనివాస్ అడుగులో అడుగయి సాధించుకుంటాం కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఉద్యమకారులను గుర్తించి వారికి అండగా ఉంటామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పటికీ సంవత్సరం అవుతున్న ఉద్యమకారులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు రాగుల రాజు, తన్నీరు సత్యంరావు, జాగనం రాజిరెడ్డి, రాష్ట్ర అధికార



ప్రతినిది నచుపల్లి రెడ్డి, నియోజకవర్గం కన్వీనర్ కొండ్రా ప్రేమ్‌కుమార్, కోశాధికారి ఆరుమల్లు ఉమేందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ భారతపు లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ప్రభుత్వ విప్

**ధర్మపురి,ప్రభాతవార్త :**



ధర్మపురి క్షేత్రంలోని శ్రీరామ లింగేశ్వర స్వామి దేవాలయాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు, వేద పండితులు ఆయనను దేవాలయంలోకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుక

# వృద్ధుల కేసుల్లో నోటీసులు

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

వృద్ధ తల్లిదండ్రులను పోషించకుండా వేధింపులకు గురిచేస్తున్న కొడుకులు, కోడళ్లకు, మనుమలకు జగిత్యాల డివిజన్ ఆర్డీవో వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద నోటీసులు జారీ చేసినట్లు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన పంజాల దుంపేటి, సారంగాపూర్ మండలం సారంగాపూర్ గ్రామానికి చెందిన ఆశిరెడ్డి సుగుణమ్మ, జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన బోధనపు లక్ష్మి రాజం, మల్యాల మండలం మల్యాల గ్రామానికి చెందిన అరికొప్పుల శంకరమ్మ, జగిత్యాల పట్టణంకు చెందిన భూపతి గంగవ్వల కొడుకులను, కోడళ్లను నేడు 23 నవంబర్ శనివారం జగిత్యాల డివిజన్ ఆర్డీవో కార్యాలయంలోని ట్రిబ్యునల్ కోర్టులో హాజరు కావాలని ట్రిబ్యునల్ చైర్మన్ ఆ నోటీసులు జారీ చేసినట్లు హరి అశోక్‌కుమార్ వృద్ధ తల్లిదండ్రుల సమాచారం కోసం తెలిపారు.

# జగిత్యాల వాసికి విశిష్ట అవార్డ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ విద్య వేత్త శ్రీ గంప నారాయణ గారి చిన్న కుమారునికి ၊శిబితి 2024 కు గాను ప్రొపెసినల్ ఎక్సలెన్సు అవార్డ్ వచ్చినది ఈ అవార్డ్ ప్రతి సంవత్సరం నిష్ణాతులైన ఫార్మరిసి ఉపాధ్యాయులలోకెల్లా అత్యుత్తమ ఉపాధ్యాయుని అప్లికేషన్ పద్ధతి ద్వారా ఫార్మసీ విద్య ఎదుగుదలకు దోహద పడిన ఉపాధ్యాయులకు ,ప్రచురించిన రీసెర్చ్ పేపర్లు మరియు టెక్స్ట్ బుక్స్ నేషనల్ , ఇంటర్ నేషనల్ కాన్ఫెరెన్సులలో పాల్గొనడం ప్రాతిపదికగా తీసుకొని అవార్డ్ ఇవ్వడం జరుగుతుంది ఈ అవార్డ్ ఈ సంవత్సరం కు గాను జగిత్యాల పట్టణానికి చెందిన గంప విజయ్ గారికి రావడం ఆనంద దాయకం అని వారి మిత్రులు సంతోష పడుతున్నారు

# తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

హైదరాబాద్ లో నీ గిజు5 కార్యాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ "బి.ఆర్ నాయుడు" నీ మాజీ మంత్రులు "జి.రాజేశం గౌడ్""నేరెళ్ల ఆంజనేయులు" "సుద్దాల దేవయ్య" మరియు రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి "రాజేశ్వర రావు" వారిని కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా నియమితులైనందుకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించడం జరిగింది.

# జగిత్యాల వార్త

## వార్తకు స్పందన జగిత్యాల శివారు పెట్రోల్ బంకును తనిఖీ చేసిన అధికారులు

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**



జగిత్యాల మండలం రూరల్ గ్రామం తిమ్మాపూర్‌లో గల మణికంఠేశ్వర ఫిల్లింగ్ స్టేషన్‌లో శుక్రవారం రోజున పౌరసరఫరా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా 5 లీటర్ల మేజర్ కొలతను పాటు పంపు యూనిట్లను తూనికల కొలతల ధృవపత్రాలను డీజిల్ పెట్రోల్ నిలువలు రోజువారి అమ్మకపు రిపోర్టులను వినియోగదారులకు కల్పించాల్సిన సదుపాయాలను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ నివేదికను ఎసిఎస్‌వో నిత్యానందకు అందజేస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో డిటిసిఎస్ వరప్రసాద్, ఎఫ్ఐ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## పొలాస పొలస్తేశ్వర దేవాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పూజలు

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**



జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో కార్తీకమాసం పురస్కరించుకొని పొలస్తేశ్వర దేవాలయంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ శుక్రవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ అర్చకులు స్వామివారి ప్రసాదం శేషవస్త్రం అందించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అయ్యప్ప దీక్షపరులకు భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మెట్టబట్టి నాయకులు భక్తులు తదితరలున్నారు.

## పట్టణంలో ఆరోగ్య ఐశ్వర్య రైస్ షోరూంను ప్రారంభించిన ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధ్యక్షుడు సంతోష్

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :**




జిల్లా కేంద్రంలోని నిజాంబాద్ రోడ్డు వాణినగర్ చౌరస్తాలో ప్రముఖ వ్యాపార వేత్త లింగ శివరాం కిషోర్ ఆరోగ్య ఐశ్వర్య రైస్, దంపుడు బియ్యం, దంపుడు బియ్యంతో తయారైన ఇడ్లీ రవ్వ, ఉప్మా రవ్వ ,దంపుడు బియ్యంతో తయారైన వరి పిండి, బ్రౌన్ కలర్‌లో ఉండే చక్కర, దంపుడు బిపిటి బియ్యం, దంపుడు జైశ్రీరాం బియ్యం, ఐశ్వర్య బెల్లం పౌడర్, మరెన్నో రకాల, ఉత్పత్తులను ఐశ్వర్య గ్రూప్ ఆప్ కంపెనీస్ వారు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మన జగిత్యాల పట్టణంలో షోరూం ప్రారంభించడం జరిగింది. ఐశ్వర్య గ్రూప్ ఆప్ కంపెనీస్ అధ్యక్షుడు సంతోష్ షోరూం ప్రారంభించారు. కంపెనీ అధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ ఆరోగ్యం కోసం ఐశ్వర్య ఉత్పత్తులు వాడటం అలవాటు చేసుకోవాలని అన్నారు. బయట దొరికే బియ్యం ధరకే ఐశ్వర్య బియ్యం దొరకడమే కాకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి ఐశ్వర్య గ్రూప్ ఆప్ కంపెనీస్ వారు నాణ్యమైన సరుకులు, రైస్ ఉత్పత్తులు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగ శివరాం కిషోర్, ఐశ్వర్య గ్రూప్ ఆఫ్‌కంపెనీస్ అధ్యక్షుడు సంతోష్, లింగ గంగాధర్ పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిలో పూల మొక్కలు నాటి సంరక్షించుకోవాలి

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త

వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ శుక్రవారం నేషనల్ హైవే రోడ్డులో డివైడర్ పై నాటిన మొక్కలకు కటింగ్ చేస్తుండగా పరిశీలించారు మరియు వాటికి ట్యాంకర్ ద్వారా డివైడర్ పైన నాటిన మొక్కలకు నీరు పట్టడం జరిగింది అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు మొక్కలకు నీరు పోయవలెనని కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ చెట్లను కటింగ్ చేస్తూ సర్వ సుందరంగా తీర్చిదిద్దాలని డివైడర్లపై పూల మొక్కలు పెట్టించాలని బార్డర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు ప్రతి ఒక్కరు ఇంటి ముందర మరియు ఇంటి లోపల ఖాళీ స్థలంలో మొక్కలు నాటి ఆ మొక్కలకు ప్రతిరోజు నీరు పోయాలని తెలిపారు జగిత్యాల జిల్లాలోని మెట్పల్లి మున్సిపాలిటీని వన మహోత్సవంలో పచ్చద నంగా తీర్చిదిద్దుతామని మరియు పారిశుద్ధ్య విషయంలో మెరుగైన సేవలు



అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ , ఎన్విరా న్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్, నరేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా, సౌకర్యాలను కల్పిం చాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. మెటుపల్లి పట్టణంలోని షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో వంట సామాను, రూము, కిచెన్ రూమ్, టాయిలెట్స్ పరిశీలించిన అనంతరం మధ్యాహ్న భోజనంలో విద్యార్థి నిలతో సహపంక్తి భోజనం చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. బాలికల వసతి గృహంలో వంట సామాను రూము, కిచెన్ రూమ్, టాయిలెట్స్ బెడ్రూమ్స్, పరిశీలించడం జరిగిందని, బియ్యము పప్పు ధాన్యాలు వంట సామాగ్రి పరిశు భ్రంగానే ఉన్నవని తెలిపారు. విద్యార్థినిలు వసతిగృ హమును పరిశుభ్రంగా ఉంచుకోవాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారి శ్రీలత, డి ఈ నాగేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, ఎన్విరా న్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవతను చాటుకున్న మైలారపు రాంబాబు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



సత్వరంగా స్పందించిన నాయకుడు మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రామ్ బాబు జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణనికి చెందిన వీరమల్ల ప్రసాద్ కూతురు కుమారుడు (18 నెలల బాబు మెదక్ జిల్లా వాసి) బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న విషయాన్ని సామాజిక మాధ్యమలా ద్వారా తెలుసుకున్న జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలరపు లింబద్రి తనయుడు ,మెట్ పల్లి పట్టణ సంఘం అధ్యక్షులు రామ్ బాబు చూసిన వెంటనే స్పందించి వారి కవల పిల్లలు ఆర్యన్ క్రిష్ణ, అరుణ్య జన్మదిన సందర్భంగా 20,000 నగదు సహాయం వారి ఇంటికి వెళ్లి శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఎలాంటి సమస్యలను పరిష్కరించడానికి ముందు ఉంటానని రాంబాబు పేర్కొన్నారు మానవతను చాటుకున్నందుకు పలువురు రాంబాబును అభినందించారు

## అత్యవసర పరిస్థితిలో రక్తదానం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

మెట్పల్లి తిరుమల హాస్పిటల్ లో ఆపరేషన్ నిమిత్తం ఓ మహిళకు రక్తం అవసరం కాగా పేషెంట్ బంధువులు స్థానిక స్నేహా లయ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ శుక్రవారం సంప్రదించగా.. స్నేహాలయ సభ్యుడైన అనంతుల రమేష్ చే రక్తదానం చేపించడం జరిగింది. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన రమేష్ ను పలువురు అభినందించారు.

## గంభీరావుపేట ఎస్సైగా శ్రీకాంత్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల ఎస్సైగా శ్రీకాంత్ శుక్రవారం రాత్రి బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటివరకు ఎస్సైగా పనిచేసిన శివకుమార్ బదిలీపై కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలానికి బదిలీపై వెళ్లగా, జిల్లా ఎస్పీ కార్యాలయంలో వి ఆర్ లో ఉన్న ఎస్సై శ్రీకాంత్ ను గంభీరావుపేట పోలీస్ స్టేషన్ ఎస్సై గా నియమించగా, నూతన ఎస్సైగా ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు.

## రాంరెడ్డి ఎన్నిక పట్ల బార్ అసోసియేషన్ హర్షం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా అల్లూరి రామ్ రెడ్డి , జాయింట్ సెక్రెటరీగా జి .ప్రణయ్ ల ఎన్నిక పట్ల మెటుపల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్య క్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ లు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. మెటుపల్లి మండలం వేంపేట గ్రామానికి చెందిన అల్లూరి రామ్ రెడ్డి తెలంగాణ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వెల్ఫేర్ అండ్ డిపార్ట్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికవ్వడం చాలా గర్వకారణం అని,మెటుపల్లి మున్సిఫ్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి ,ప్రణయ్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఎన్నికవ్వడం చాలా సంతోషమని లింబాద్రి పేర్కొన్నారు.

## కోటి 93 లక్షల 49 వేల నిధులతో అభివృద్ధి పనులు

పెద్దపల్లి ప్రభాతవార్త:



కోటి 93 లక్షల 49 వేల రూపాయల నిధులతో పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 4, 9 వార్డులల్లో టి యు ఎఫ్ ఐ డి సి 5 ల నిధులతో సిసి రోడ్లు ,డ్రైనేజీ పనుల నిర్మాణం కోసం స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సాయంత్రం శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణాన్ని సుందరీక రించేందుకు కృషి చేస్తానని గతంలో పెద్దపెల్లి అభివృద్ధిని పాలకులు మరిచారని అన్నారు. పలు వార్డుల ప్రజలు, నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎరుకల కల్పన రమేష్, కొంతం రాజేశ్వరి, తాడురి పుష్పలత శ్రీమాన్, ఎండి సర్వర్, నదీమ్, నూగ్గిళ్ల మల్లయ్య,భూతగడ్డ సంపత్, సుభాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు, వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

రామగిరి ప్రభాతవార్త

యువత క్రీడల్లో రాణించాలని యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు రాజు కుమార్ అన్నారు. కమాన్ పూర్ మండలం లోని జూలపల్లి లో యువకులకు దుద్దిళ్ళ శ్రీపాదరావు జ్ఞాపకార్థం షటిల్ నెట్, బ్యాట్స్, కాక్ మరియు షటిల్ కిట్లను అందజేశారు. జూలపల్లి యూత్ అధ్యక్షుడు చొప్పరి సంతోష్ ,సాయి, కిట్టు గౌడ్, శివాజీ యాదవ్, అజయ్, నిఖిల్, సందీప్, రఘు, వెంకటేష్, బన్నీ, అనిల్, భరత్ ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు .

# మెట్‌పల్లి వార్త



## విద్యార్థుల గిరిజన నృత్య ప్రదర్శన

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి



నవంబర్ 15 సందర్భంగా విద్యా మంత్రిత్వ శాఖ 12 రోజులు పాఠశాలల్లో జంజాతీయ గౌరవ్ పక్వాడ పేరిట వేడుకలు నిర్వహిస్తుంది. గిరిజన సాంస్కృతిక కళల ప్రదర్శనలో భాగంగా శుక్రవారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కోమటి కొండాపూర్ విద్యార్థినులు చేసిన వివిధ గిరిజన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు దేశ స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన సమాజం అందించిన సహకారం వారి త్యాగాలను గౌరవించడానికిగాను గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి నవంబర్ 15 ను ప్రతి సంవత్సరం జంజాతీయ గౌరవ్ దివస్ గా జరుపుకుంటారని, భవిష్యత్ తరాలు వారి త్యాగాలను గుర్తుంచుకునేలా ఈ వేడుకలు ప్రేరేపిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సుధారాణి, విశాల్, రాణి, నర్మదా, జ్యోష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి డీఎస్పీకి ఘన సన్మానం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:

మెట్‌పల్లి నూతన డీఎస్పీగా భాద్యతలు స్వీకరించిన అడ్లూరి రాములను



మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా శుక్రవారం డీఎస్పీ కార్యాల యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన తహసిల్దార్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను శుక్రవారం తహ సిల్దార్ ప్రసాద్ తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణమంతా కలియ తిరిగి పరిసరాలను పరిశీలించారు. కిచెన్ రూమ్, బాత్రూం, డ్రింకింగ్ వాటర్, స్టాక్ రూమ్, పైన పోర్షన్ గదులు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు భోజనం సంతృప్తికరంగా ఉందని తెలిపారు. ఫస్ట్ ఫ్లోర్ లో వాష్ రూమ్ రిపేర్ అవసరం ఉందని, సెప్టిక్ ట్యాంక్ అండ్ చాంబర్ డామేజ్ ఉందని, పైప్ లైన్ లీకేజ్ ప్రాబ్లం ఉందని గుర్తించి ఇట్టి విషయాలను జిల్లా కలెక్టర్ నివేదిక పంపనున్నట్లు ఆయన తెలిపారు.

## ఏడాకుల చెట్ల" ను తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు 35 వార్డ్ కౌన్సిలర్ హనుమాన్ల జయశ్రీ ఫిర్యాదు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో హరిత హరం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ వారు గత పది సంవత్సరాల క్రితం " ఏడాకుల చెట్లను " వందల సంఖ్యలో నాటడం జరిగింది. ఈ చెట్టునీ "దయ్యం చెట్టుగా" పిలుస్తారు. ఏడాకుల చెట్లు, పూతకు వచ్చి ప్రజలు ఆ వాసన వల్ల అనారోగ్యాలు ఎదుర్కొంటున్నారు. ఈ చెట్టు మరియు పూవు పుప్పొడి వాసన వల్ల శ్వాసకోస వ్యాదులు, అస్తమా రోగులకు చాలా డేంజర్ అని గతంలోనే ప్రభుత్వాలు ప్రకటించడం జరిగింది కొన్ని రాష్ట్రాలలో అన్ని చెట్లను తొలగించడం ద్వారా శాశ్వత పరిష్కారం చేసారు. కాని, మన తెలంగాణ ప్రభుత్వం వారు తొలగించక పోవడం వల్ల నేడు జగిత్యాల పట్టణ ప్రజలు చాల ఇబ్బందులు పడుతున్నారు. దీని వల్ల అనారోగ్య సమస్యలు ఏర్పడుతాయని శాస్త్రీయంగా నిరూపించబడింది.




# విద్యా వ్యవస్థను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

**రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

విద్యా వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని టిఆర్ఎస్ నాయకులు కంచర్ల రవిగౌడ్ అన్నారు. తెలంగాణ భవనం లో నిర్వహించిన సమావేశంలో రవి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గురుకులాలను నరకం కుపలం మార్చారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలా లేక ప్రాణాలు తీసే విష వలయాలా మారాయన్నారు. గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ తో అనారోగ్యం పాలై ఓ విద్యార్థిని 20 రోజులుగా నిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్ పై కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం లేదన్నారు. కొన్ని హాస్టల్ లో పాముకాటుకు గురైన విద్యార్థిలు ఆసుపత్రిలో చేరుతున్నారు, నారాయణ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో 50 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు అన్నారు. రాష్ట్రంలోని గురుకులల్లో, ప్రభుత్వ పాఠశాలలో అసలు ఏం జరుగుతున్నది. ప్రభుత్వానికి ప్రశ్నించారు విద్యార్థులు పాఠాలు నేర్చుకోవడం కాదు ప్రాణాలతో బయటపడితే చాలు అనే పరిస్థితిని తీసుకొచ్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే విద్యాశాఖ గురుకుల శాఖ అంటిపెట్టుకొని ఉన్న విద్యార్థులు వారి సమస్యలు కనిపించడం లేదా అని 11 నెలల కాలంలో 36 మంది విద్యార్థులు చనిపోతే 600కు పైగా ఫుడ్ పాయిజన్ జరిగితే ఇప్పటివరకు ప్రక్షాళన చేసింది లేదు అన్నారు. విద్యార్థులను అనారోగ్యపాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం విజయోత్సవలు జరుపుతు న్నది అన్నారు. మీ నిర్లక్ష్య పూరిత వైఖరికి ఇంకెంత మంది విద్యార్థులు బలి కావాలన్నారు. అధికారులతో రివ్యూ జరిపించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవా లన్నారు. చూడాలని ఆస్పత్రి పాలైన నారాయణ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో 50 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు అన్నారు. రాష్ట్రంలోని గురుకులల్లో, ప్రభుత్వ పాఠశాలలో అసలు ఏం జరుగుతున్నది. ప్రభుత్వానికి ప్రశ్నించారు విద్యార్థులు పాఠాలు నేర్చుకోవడం కాదు ప్రాణాలతో బయటపడితే చాలు అనే పరిస్థితిని తీసుకొచ్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే విద్యాశాఖ గురుకుల శాఖ అంటిపెట్టుకొని ఉన్న విద్యార్థులు వారి సమస్యలు కనిపించడం లేదా అని 11 నెలల కాలంలో 36 మంది



విద్యార్థులు చనిపోతే 600కు పైగా ఫుడ్ పాయిజన్ జరిగితే ఇప్పటివరకు ప్రక్షాళన చేసింది లేదు అన్నారు. విద్యార్థులను అనారోగ్యపాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం విజయోత్సవలు జరుపుతు న్నది అన్నారు. మీ నిర్లక్ష్య పూరిత వైఖరికి ఇంకెంతమంది విద్యార్థులు బలి కావాలన్నారు. అధికారులతో రివ్యూ జరిపించి ఇలాంటి సంఘట నలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవా లన్నారు. చూడాలని ఆస్పత్రి పాలైన నారాయణపేట విద్యార్థులను హైదరాబాదుకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని బిఆర్ఎస్వి పక్షాన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ ,నాయకులు కొడం వెంకటేష్.ఒగ్గు అరవింద్ .అనిల్ గౌడ్. మూడ సాయి. కోడి రోహిత్ .శ్యామల శ్రీకాంత్. శ్రీనివాస్ .కొండి నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పనిష్మెంట్ ఇచ్చిన అధికారులకు ప్రమోషన్ ఎట్లిస్తరు

**-ఎమ్మెల్యే చెప్పే ప్రొసీడింగ్ తో ప్రమోషన్ ఇస్తారా**
**- ప్రొసీడింగ్ ఇచ్చి చట్టవ్యతిరేక పనులు చేస్తున్న డిఈఓ**
**-ఏబీవీపీ తెలంగాణ హాస్టల్స్ కన్వీనర్ మారవేని రంజిత్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



వీర్నపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీస్ గా పనిచేసే ఉద్యోగి నిర్లక్ష్యంతో ఓ విద్యార్థి గోడదూకి గాయాలపాలైందని డీఈవో స్పెషల్ ఆఫీసర్ ని బదిలీ రుద్రంగి కేజీబీవీలో సీఆర్టీగా విధులు నిర్వర్తించాలని గత నెలలో ఉత్తర్వులు జారీ చేసి,పక్షం రోజులు గడవక ముందే తిరిగి బోయినపల్లి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ గా నియమిస్తూ గత నెల 29న ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్ కన్వీనర్ రంజిత్ అన్నారు. పట్టణంలో నిర్వహించిన సమావేశంలో రంజిత్ మాట్లాడుతూ చొప్పదండి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వీర్నపల్లిలో పనిష్మెంట్ గురైన అధికారికి రుద్రంగి సి ఆర్ పి గా బదిలీ చేయగా ,వారం రోజుల్లో బోయిన్ పల్లి ఎస్ వోగా బాధ్యతలు తీసుకోవడం జరిగిందన్నారు . ఈనెల 1వ తేదీన జిల్లా విద్యాశాఖ వెల్లడించిన ఉత్తర్వుల్లో ఉండడం గమనార్హం.ఎంపీలు, ఎమ్మెల్యే లు, మంత్రులు చెప్పారని పోస్టింగ్ ఇవ్వడం దేనికి సంకేతం అన్నారు.గౌరవ హోదాలో ఉండి ఇలాంటి తప్పుడు పనులను ప్రోత్స హించడం సిగ్గుచేటు అన్నారు. విద్యాశాఖలో రాజకీయ ప్రమేయాన్ని తగ్గించాల్సి న అవసరం ఉంది. చట్టవిరుద్ధమైన పని చేస్తున్న డిఈఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి అన్నారు. చర్యలు తీసుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. జిల్లాలో విద్యావ్యవస్థను డిఈవో గాలికి వదిలేసారు అన్నారు. పూర్తిగా రాజకీయ నాయకుల కనుసైగల్లోనే పని చేస్తున్నాడని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ను వస్తే ప్రైవేట్ స్కూల్లకు సెలవులిచ్చి, స్కూల్ బస్సులను సమావేశానికి తీసుకెళ్లినా కంటికి కనిపించనట్టే వ్యవహరించారు, జిల్లాలో తరచు ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నా జాగ్రత్త లు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ సమావేశంలో లోపెల్లి రాజు రావు టౌన్ సెక్రటరీ ఎల్లగందుల శ్రీనివాస్.రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు

# రుద్రంగి మార్కెట్ కమిటి చైర్మన్గా చెలుకల తిరుపతి

రుద్రంగి ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎన్నిక కోసం గత కొన్ని రోజులుగా ఎదిరి చూస్తుండగా ఆశావాహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే శుక్రవారం ఉత్కంఠకు తెరదించుతూ తెలంగాణ ప్రభుత్వం నూతన నియామకాన్ని ప్రకటించింది. మార్కెట్ కమిటి చేర్మెన్ గా చెలుకల తిరుపతి, వైస్ చేర్మెన్ గా బొజ్జ మల్లేశం, డైరెక్టర్లుగా అమరబంద సాయికుమార్, ఈసరి శ్రీనివాస్, గుగులోత్ గజన్, కరీం అబ్దుల్, బానాల లావణ్య, మర్రి క్రిష్ణ, అల్లూరి సంతోష్ రెడ్డి, ఇందూరి మధు, గోపిడి రవీందర్ రెడ్డి, ఏనుగుల లచ్చిరెడ్డి, నగురం శంకరయ్య, మాడిశెట్టి ప్రభాకర్ లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలా ఉండగా ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ కు నమ్మినబంటుగా ఉంటూ. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన చెలుకల తిరుపతి కి సుముచిత స్థానం దక్కడం పట్ల కాంగ్రెస్ నాయకులు, రుద్రంగి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కనగర్తి వాసికి మోకెన శంకర్కు డాక్టరేట్

సిరిసిల్ల ప్రభాతవార్త:



కోనరావుపేట్ మండలం కనగర్తి గ్రామానికి చెందిన మోకెన శంకర్ తన విద్యా మరియు పరిశోధన కృషితో విశేషమైన ఘనతను సాధించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్లో "నిహిలిజం ఏస్ లివింగ్ ఎక్స్పీరియన్స్: ఏ స్టడీ ఆఫ్ ఆఫ్రికన్ అమెరికన్ ఆటోబయోగ్రాఫికల్ వర్క్స్" అనే ముఖ్యమైన అంశంపై పరిశోధన నిర్వ హించి,ప్రొఫెసర్ కరుణాకర్ గైడెన్స్లో ఈ విస్తృత పరిశోధనను విజయవంతంగా పూర్తిచేశారు. ఈ కృషికి గాను ఉస్మానియా యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ను ప్రదానం చేసింది.తన విద్యా ప్రయాణం పాఠశాల స్థాయిలో స్వగ్రామంలోనే ప్రారంభమైన శంకర్,ఉన్నత విద్యాభ్యాసం కోసం హైదరాబాద్ చేరుకుని,ప్రముఖ ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (నినీలిగీ) నుంచి ఎం.ఏ ఆంగ్ల భాషలో పట్టాను పొందారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎం.ఫిల్ పూర్తి చేశారు.ఇప్పటికే మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన శంకర్, 2013 నుండి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆంగ్ల భాష లెక్చరర్గా సేవలందిస్తున్నారు. అదేవిధంగా, నెట్,సెట్, జేఆర్ఎఫ్ వంటి ప్రతిష్ఠాత్మక పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసి,విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు శుక్రవారం పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో చెక్కులను అందజేశారు. గ్రామానికి చెందిన మహమ్మద్ హారిష్ కు రూ. 49 వేలు, వసీమాక్రం రూ. 40వేల చెక్కులను వారికి పంపిణీ చేశారు. చెక్కులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు కి సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, మల్యాల రాజ్వీర్, బంగ్లా రాజు గౌడ్, దేశెట్టి రాజశేఖర్, నుస్రత్, నాంపల్లి, లక్కం బాబు, మహబూబ్, చంద్రం యాదవ్, మాడుగుల మల్లయ్య, ప్రసాద్ రావు, లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిగేలా ప్రోత్సహించాలి

**-డిప్యూటీ డి ఎం హెచ్ ఓ అంజలి**
**-లింగన్నపేట పీహెచ్ సి తనిఖీ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిగేలా గర్భిణీ స్త్రీలను ప్రోత్స హించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ అంజలి కోరారు. శుక్రవారం గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు ఏఎన్ఎంలతో ఆస్పత్రి నందు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆరోగ్య ఉప కేంద్రంలో పనిచేయుచున్న వైద్య సిబ్బందిని కేంద్ర ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. ఆశాలు ,ఏఎన్ఎంలు ఇంటింటి సర్వే నిర్వహించి గర్భిణీ స్త్రీలను నమోదు చేసుకుని, కాన్పుకు దగ్గర ఉండే గర్భిణీ స్త్రీలను రోజువారీగా సర్వే నిర్వహిస్తూ వారిని ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు అయ్యేటట్లు ప్రోత్స హించాలని సూచించినారు. రక్తపోటు మధుమేహం లతో బాధపడే దీర్ఘకాల వ్యాధిగ్రస్తులను గుర్తించి నమోదు చేసి, ఆరోగ్య సేవలు అందించాలన్నారు. కేంద్ర ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలు సకాలంలో పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో పి ఓ ఎం హెచ్ రాజన్, సి హెచ్ ఓ బాలచంద్రం, రమేష్, హెచ్ ఈ ఓ బాలయ్య, సత్యనారాయణ లతోపాటు సూపర్వైజర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# యువకుడు ఆత్మహత్యయత్నం

కోనరావుపేట ప్రభాత వార్త:

ఆర్థిక ఇబ్బందులతో యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కోనరావుపేట మండలంలోని నాగారం గ్రామంలో చోటుచేసుకుంది గ్రామానికి చెందిన దూస వెంకటేష్ అనే యువకుడు వేములవాడ పట్టణంలోని షాపింగ్ మాల్ లో ఉద్యోగం చేస్తాడు. గురువారం ఉదయం పురుగుల మందు తాగాడు. వెంటనే కుటుంబీకులకు ఫోన్ ద్వారా తెలపడంతో వారు ఆయనను ఎల్లారెడ్డిపేట ప్రైవేట్ హాస్పిటలు కు తరలించారు చికిత్స పొందుతూ ఉన్నాడు ఆయన పరిస్థితి విషయంగా ఉన్నట్టు డాక్టర్లు తెలిపారు

# సకల సౌకర్యాలతో సిద్ధమవుతున్న ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్యేలకు వారి వారి నియోజకవర్గ పరిధిలో క్యాంపు కార్యాలయాన్ని నిర్మించింది. అదే విధంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండే విధంగా క్యాంపు కార్యాలయాన్ని హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సిద్దం చేస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఏది చేసిన సరికొత్తగా ఉంటుంది. అదే విదంగా హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సకల సౌకర్యాలతో, ప్రజలకు అన్ని విధాల ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నారు. శుక్రవారం హుజురాబాద్ క్యాంపు కార్యాలయ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రతి గదిని ఎలా డిజైన్ చేయాలో సూచించారు. ప్రజల అవసరాల నిమిత్తం క్యాంపు ఆఫీసుకు వస్తే అన్ని విధాల ఏర్పాటు చేసేలా తీర్చిదిద్దుతున్నారు. ప్రజలతో మాట్లాడడానికి ప్రత్యేక ఆఫీస్‌తో పాటు మీటింగ్ పెట్టుకునేందుకు అనుగుణంగా ఉండేందుకు కాన్ఫరెన్స్ హాల్‌ని కూడా అత్యధికంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున షెడ్ ఏర్పాటు చేసి, వాహనాలను కూడా నిలిపేందుకు వీలుగా నూతన నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ అతి త్వరలోనే హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ అన్ని ఏర్పాట్లతో ప్రజలకు



అందుబాటులోకి వస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి అవసరాలు, సమస్యలున్న ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌కు వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చని ఆయన అన్నారు. సమస్యల కోసం వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచి నీటి సరఫరాతో పాటు, భోజన సదుపాయం కూడా కల్పించేలా వసతులు చేపడుతామని ఆయన అన్నారు. ఇకపై నియోజకవర్గ ప్రజలకు ఏ చిన్న ఇబ్బంది ఉన్న, క్యాంపు ఆఫీస్‌కు వచ్చి సమస్య తెలిపితే వెంటనే ఆ సమస్య పరిష్కారం చేసేందుకు సిద్దంగా ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారయణ, ఇమ్రాన్, మొలుగు దీలిప్‌లతో పాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది







**- జిల్లా కలెక్టర్ సత్పతి**

**వీణవంక, ప్రభాత వార్త:** ప్రతి కుటుంబంలో మహిళా ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రతి శుక్రవారం సభ మహిళా సంక్షేమం కై కలెక్టర్ ఆదేశానుసారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని ఎలబాక గ్రామంలో జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా హాజరై కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామంలోని ప్రతి మహిళా అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి అనారోగ్యం బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన ఆహార నియమాలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఈ సభకు వస్తే సంక్షేమ పథకాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే ఉచిత వైద్య పరీక్షల పట్ల అవగాహన పెరుగుతుందన్నారు. కుటుంబం గురించి ఆలోచించే మహిళలు ముందుగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ప్రతి మంగళ, గురు వారాల్లో ఆరోగ్య మహిళా ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో 55 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. వైద్య పరీక్షల ద్వారా గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ లు తెలితే ముందస్తుగా వైద్యాన్ని పొందితే నయమవుతుందన్నారు. ప్రతి మహిళా కనీసం మూడు నెలల కు ఒకసారైనా వైద్య కేంద్రానికి వెళ్ళి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగే పరీక్షలకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో 40 నుండి 50 వేల వరకు ఖర్చు అవుతుందన్నారు. అనారోగ్యం బారిన పడిన వారు ఆర్ఎంపిల ద్వారా ఆసుపత్రులకు వెళితే తీవ్రంగా నష్టపోకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళాలని అన్నారు. ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందించే వీలుందని, అందుకోసం సుమారు 50 కి పైగా నెట్ వర్క్ ఆసుపత్రులున్నాయని, తప్పని సరైతే ప్రభుత్వ వైద్యులు రిఫర్ చేస్తారని వివరించారు. గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**వైద్య సిబ్బందికి అభినందన....** ఎలబాక లో 13 ఏళ్ళు దాటిన వారు 720 మంది ఉండగా ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద 520 మంది వైద్య పరీక్షలు చేయించుకోవడం పై కలెక్టర్ ఆరోగ్య సిబ్బందిని అభినందించారు. అందులో నుండి ముగ్గురికి క్యాన్సర్ సోకినట్లు వైద్యులు తెలిపారు. ప్రాథమిక దశలో క్యాన్సర్ వ్యాధిని గుర్తిస్తే నాయమవుతుందన్నారు. మహిళలకు నేడు క్యాన్సర్ సాధారణమైందని, ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేశారు.

**ఎలాబాక గ్రామాన్ని ఎస్‌సి రిజర్వేషన్ గా ప్రకటించాలి...** ఎలాబాక గ్రామాన్ని ఎస్‌సి రిజర్వేషన్ గా ప్రకటించాలని ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఊట్ల దేవయ్య, కాశిపాక లూక, కొయ్యాడ జాన్ లు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ కొమురయ్య, జిల్లా మహిళా సంక్షేమ అధికారి సరస్వతి, ఆర్‌డివో రమేందర్, జిల్లా వైద్యాధికారి వెంకట రమణ, డిప్యూటీ వైద్యాధికారి చందు, అడిషనల్ పిడి సునీత, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడివో శ్రీధర్, సిడిపివో సుగుణ, పంచాయతీ కార్యదర్శి ఐలోని, వైద్య బృందం, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛత్తీస్గఢ్ ఎన్కౌంటర్ పై సిట్టింగ్ జడ్జి విచారణ జరిపించాలి

**సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి**



**శంకరపట్నం,ప్రభాతవార్త:** చత్తీస్ఘడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా కుంట పరిధిలో జరిగినట్లు చెప్పబడుతున్న ఎన్కౌంటర్ పచ్చి బూటకమని సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు శుక్రవారం కరీంనగర్ జిల్లా లోని శంకరపట్నం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో జరిగిన పదిమంది ఎన్కౌంటర్ పై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కనుసన్నలోనే ఎన్కౌంటర్లు జరుగుతున్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టి నిర్ణయంతో దేశంలో అందరికీ తిండి.గుడ్డ. గూడు.వైద్యం. అందరికీ పని దొరికితే నక్సలైట్లు తో కలిసి అడవిలో బ్రతకడానికి ఎవరు ఇష్టపడరని చెప్పారు. దోపిడి ఉన్నంతకాలం నక్సలైట్ల కార్యకలాపాలు సాగుతూనే ఉంటాయని నక్సలైట్లది శాంతిభద్రతల సమస్య కానే కాదని సుప్రీంకోర్టు సూచించిందని వెంకటస్వామి వివరించారు. నిపుణులు మేధావులు ప్రజాస్వామ్య వాదులు సూచనల మేరకు దేశంలోని పాలన సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా చూడాలని స్పష్టం చేశారు. సిపిఐ ఎం ఎల్ మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాల్సిన అవసరం ఎంతో ఉందని వెంకటస్వామి అన్నారు.

## పంచాయతి కార్యదర్శి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**పంచాయతి కార్యదర్శులకు రక్షణ కల్పించాలి**



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** ములుగు జిల్లాలో మావోయిస్టుల చేతిలో హత్యకు గురైన పంచాయతీ కార్యదర్శి ఊకె రమేష్ ఘటనపై తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోదారి అజయ్ కుమార్ శుక్రవారం రోజున తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వీరు మాట్లాడుతూ పేద కుటుంబం నుంచి వచ్చి చిరు ఉద్యోగం చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్న పంచాయతీ కార్యదర్శి ఊకె రమేష్ ను హత్య చేయడం అమానుషం అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్యదర్శి ఊకె రమేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని అతని కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి గోదారి అజయ్ కుమార్ విన్నవించారు. అలాగే ఛత్తీస్ గడ్ సరిహద్దుల్లో అటవీ ప్రాంతాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఫోరం అధ్యక్షుడు గోదారి అజయ్ కుమార్ కోరారు.

# వికెపి గనిని సందర్శించిన జిఎం

**- బొగ్గు ఉత్పత్తిపై సమీక్ష**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** వకీలుపల్లి గనిని సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య శుక్రవారం సందర్శించారు. పని స్థలాలను సర్వే మ్యాప్ ద్వారా పరిశీలించి, 3 సిమ్ టాప్ సెక్షన్‌లో, 4సిమ్‌లో నడుస్తున్న ఎల్‌హెచ్‌డి, కంటిన్యూస్ మైనర్ బొగ్గు ఉత్పత్తిపై అధికారులతో సమీక్షించారు. ఏరియా జిఎంగా పదవీ స్వీకరించిన తరువాత మొదటిసారిగా వకీలుపల్లి గనికి వచ్చిన బి.వెంకటయ్య అధికారులు శాలువాతో సన్మానించి, పూలబొకే అందజేశారు. వారి వెంట ప్రాజెక్ట్ అధికారి ఎ.నెహ్రూ, గని మెనేజర్ రవి కిరణ్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, అడిషనల్ మెనేజర్ తిరుపతి, రక్షణాధికారి రామ్‌కుమార్, సర్వే అధికారి అప్సర్ పాషా, డివైపిఎం శ్యాం ప్రసాద్ తదితరులున్నారు.

# ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరం

**గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు**
**అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు**
**ఉత్తమ డాక్టర్లుగా ఎదిగి జిల్లా వైద్య కళాశాలకు మంచిపేరు తీసుకురావాలి**
**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలో గల ప్రభుత్వ వైద్య కళాశాలలో మహిళల రక్షణ, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు ర్యాగింగ్,గంజాయి,డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉత్తమ డాక్టర్లుగా ఎదిగి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు.విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటి దశలోనే కట్టడి చేయాలని,కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను,నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని తెలిపారు.విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని,తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం,వారిని ఇబ్బందులకు గురిచేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదు అని తెలిపారు.విద్యార్థులు సీనియర్స్,జూనియర్స్ అనేది లేకుండా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు.ర్యాగింగ్ చేయడం నేరమని,ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ర్యాగింగ్‌కు పాల్పడే వారి వివరాలను డయల్ 100కు తెలియజేసి సమాచారం అందించాలన్నారు.గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలాంటి వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయవద్దని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.ముఖ్యంగా విద్యార్థినిలు మౌనం వీడి ముందుకు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని,నిర్భయంగా ముందుకు వచ్చి మీ సమస్యలను చెప్పుకున్నప్పుడే మరింత భద్రత కల్పించగలుగుతామని మహిళలు,విద్యార్థినిలు,జిల్లా షీటీంకు ఫిర్యాదు చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.అదే విధంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు.ప్రస్తుత కాలంలో సైబర్ మోసాలు ఎక్కువ అయ్యాయని వీటిపై ప్రతి ఒక్క విద్యార్థికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో డిఎస్పీ రఘుచందర్,టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్,ప్రిన్సిపల్ సయ్యద్ సైఫుల్లా ఖాద్రి కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఉత్తమ నటిగా ఎంపికైన పారమిత విద్యార్థిని

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** సౌత్ ఇండియా సదరణ్ డ్రామా ఫెస్టివల్ పోటీలలో భాగంగా నవంబర్ 14, 15 తేదీలలో బెంగుళూరులో నిర్వహించిన సైన్స్ డ్రామా పోటీలలో కరీంనగర్ పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటకంలో ఉత్తమ నటి గా 10 వ తరగతి చదువుతున్న నాగ జైత్ర ఎంపికైనట్లు పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఇటీవల బెంగుళూరులోని విశ్వేశ్వరయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ మ్యూజియం వేదికగా సైన్స్ డ్రామా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో స్వయంకృతాపం అనే పేరుతో ఆధునికత, అభివృద్ధి అనే ఆలోచనలతో ప్రకృతిని వినాశనం చేసి అనారోగ్య సమస్యల వలయంలో ఏవిధంగా కొట్టు మిట్టాడుతున్నాడు అనే అంశాన్నిచక్కని అభినయ రూపంలో కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. పోటీలలో 5 రాష్ట్రాలనుండి 10 బృందాలు పాల్గొనగా, పారమిత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న నాగ జైత్ర ఉత్తమ నటిగా ఎంపికైనట్లు విశ్వేశ్వరయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ మ్యూజియం డైరెక్టర్ బి. యస్. రఘువీర్ ప్రకటించారు. సౌత్ ఇండియా సదరణ్ డ్రామా ఫెస్టివల్ పోటీలలో వరుసగా 3 సంవత్సరాలుగా పాల్గొని అందరిని ఆకర్షించే విధంగా నటించడం గర్వకారణం అని పారమిత పాఠశాలల ఛైర్మన్ కొనియాడారు. అలాగే పోటీలలో పాల్గొన్న అమితేశ్వర్, అర్జున్, సంప్రీతి, శ్రీనిధి, సమీక్ష, సుహృత, అనుశ్రీ, నాగ జైత్ర విద్యార్థులబృందంను పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి



ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి నాటిక పోటీలలో తమ అద్భుత ప్రదర్శన తో అందరి మనసులు చూరగొన్న విద్యార్థులను పారమిత పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, ప్రాచీ, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, హనుమంతరావు, టి. యస్వి రమణ, ప్రశాంత్, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్, గైడ్ టీచర్స్ డైరెక్టర్ బాలస్వాతి, డాన్స్ మాస్టర్ మధుకర్, చిత్రకారుడు మోహన్, చిరంజీవి , ఉపాధ్యాయులు అభినందించారు.

# గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపాలి





కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని చిగురుమామిడి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం రోజున కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సందర్శించారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధుల గురించి తెలుసుకున్నారు. వివిధ నేరాల్లో పట్టుబడి పోలీసు స్టేషన్ ఆధీనంలో ఉన్న వాహనాల గురించి అడిగి, వాటిని వెంటనే తొలగించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ గ్రూపులుగా ఏర్పడి, సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచేసినా, ప్రజల తరుచూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు తెరవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా పి.డి.ఎస్. బియ్యం, పేకాట ఆడేవారిని గుర్తించి పట్టుకోవడం వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ స్వామి, చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ఎస్సై బండి రాజేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారంతో పిల్లలు ఆరోగ్యం

## సిడిపిఓ శ్రీమతి

**మానకొండూర్. ప్రభాతవార్త :** అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టిక ఆహారంతోనే పిల్లలు ఆరోగ్యంగా జీవిస్తారని సిడిపిఓ శ్రీమతి అన్నారు. శుక్రవారం మండలంలోని గంగిపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ శ్రీమతి పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిని బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. వైద్యుల సలహా మేరకు ప్రతినెల వైద్య పరీక్షలు నిర్వహించుకుంటూ, మందులు వాడాలని తెలిపారు. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అరుణ, హెల్త్ సూపర్వైజర్ సరోజన, కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి ,ఏఎన్ఎం యాద, జయమని అంగన్వాడి టీచర్లు శారద, ఉమా,రాజకుమారి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి తరుణ ఎంపిక

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సీఈసీ ఫస్ట్ ఇయర్ చదువుచున్న పీచుపల్లి గ్రామానికి చెందిన ఏ తరుణ అండర్ 19 జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల జిల్లా ఇంటర్ విద్యాధికారి జీ జగన్మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గత అక్టోబర్ నెల 23వ తేదీన జరిగిన జూనియర్ కళాశాలల స్థాయి బాలికల కబడ్డీ పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన తరుణ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిందని కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ఇల్లందుల సంపత్ కుమార్ శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23 తేదీన జరగబోయే రంగారెడ్డి జిల్లాలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు తరుపున తరుణ ఆడనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేసిన జనార్ధన్, రవికుమార్, గోవర్ధన్ రెడ్డి, మహేందర్, కృష్ణమోహన్, మమత, అనిత, స్వరూప, రాణి, కవిత, చంద్రశేఖర్, జూనియర్ అసిస్టెంట్ వలి పాషా, ఆఫీస్ సబార్డ్ నేట్ తిరుపతి విద్యార్థినీ విద్యార్థులు తరుణను అభినందించారు.






# దేశ సంస్కృతిని కాపాడుకుందాం



## బిజెపి నాయకుడు సుగుణాకర్‌రావు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ప్రపంచంలో దేశ సంస్కృతి, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, విశిష్టతను చాటి చెప్పుతూ భావితరాలకు అందజేయవలసిన బాధ్యత అందరికీ ఉందని కార్తీక దీపోత్సవ సమితి అధ్యక్షుడు ,బిజెపి సీనియర్ నాయకుడు సుగుణాకర్ రావు అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు... సాంప్రదాయాలలో కార్తీక మాసానికి చాలా విశిష్టత మైనదని శివకేశవులు ఇరువురిని ఆరాధించే ఈ మాసం ప్రత్యేకత అని అన్నారు. కార్తీక మాసంలో దీపారాధన, దీపోత్సవం ద్వారా చీకటిని తొలగించి వెలుగుని నింపినట్లు సమాజంలోని చెడును తొలగించి మంచిని ప్రోత్సహించుటయే దీపోత్సవ లక్ష్యమని తెలిపారు. ప్రతి పండుగ, ఆచారం మానవాళి హితం కొరకు మన పూర్వీకులు ప్రారంభించారని అలాంటి వారసత్వాన్ని మన భావితరాల వారికి అందజేయాలన్నారు. కరీంనగర్ నగరంలోని గత మూడు సంవత్సరాలుగా ఆధ్యాత్మిక భావనతో మన సాంస్కృతిక సాంప్రదాయ వైభవాన్ని తెలియపరిచే ఉద్దేశంతో కార్తీక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం కూడా 26న మంగళవారం రోజున సాయంత్రం 6 గంటల నుండి కరీంనగర్ లోని గాంధీ రోడ్ లో గల టీటీడీ కళ్యాణ మండపంలో బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ నిర్వహణలో కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్తీక దీపోత్సవ సమితి వ్యవస్థాపక సభ్యుడు గంప జగన్, దుర్గం మారుతి, హరికుమార్ గౌడ్, బేతి మహేందర్ రెడ్డి, తాడూరి బ్రహ్మం, జెడి భగవాన్, పసుల మహిపాల్, కామారపు నరహరి, పిట్ల స్వామి, తోట రాజేందర్, మొలగూరి కిషోర్, నడిగొట్టు కుమార్, పరశురాములు, కాచం రాజేశ్వర్, భాగ్య, శైలజ , తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ భారత్ చేపట్టిన అల్ఫోర్స్ ఎన్.సి.సి కేడేట్స్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** దేశ రక్షణలో,దేశభక్తి పెంపొందించడంలో ఎన్.సి.సి క్యాడేట్ల పాత్ర చాలా ప్రశంసనీయమైనదని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్లో పాఠశాలకు చెందినటువంటి ఎన్.సి.సి క్యాడేట్లు స్వచ్ఛభారత్, హరితహారం కార్యక్రమం చేపట్టేముందు వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ దేశ రక్షణకై పాటుపడాలన్నారు. కాలుష్య నివారణకై చేయుతనివ్వాలని కోరారు .ఎన్.సి.సి క్యాడెట్లకు భారతదేశంలో ప్రత్యేకమైన స్థానమే కాకుండా వారికి అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇవ్వడం చాలా స్ఫూర్తిదాయకమని, హర్షించదగ్గ విషయమని చెప్పారు. ప్రాథమిక దశ నుండే విద్యార్థులలో దేశభక్తిని పెంచడం, దేశం పట్ల అనుసరించాల్సినటువంటి వైఖరిని బోధించడం చాలా గొప్ప విషయమన్నారు.. ఎన్.సి.సి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఎని.సి.సి వారి యొక్క మార్గదర్శకాలను పాటిస్తూ నేడు స్వచ్ఛభారత్ అభియాన్ ,హరితహారం కార్యక్రమాలను సంయుక్తంగా చేపట్టడం చాలా గొప్ప విషయమని తెలిపారు.. సామాజిక బాధ్యతలను నిర్వర్తించిన మానవతామని గుర్తు చేస్తూ చాలా చక్కగా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో ధృడ సంకల్పాన్ని పెంపొందించడంలో ఎని.సి.సి వారు విజయం సాధించడం చాలా ప్రధానమని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. మరియు పాఠశాల ప్రాంగణంలో భూమిని చదను చేసి చక్కటి మొక్కలను నాటారు .అదే విధంగా దేశ రక్షణతో పాటు సామాజిక బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# యూనియన్ బ్యాంక్ కిసాన్ తత్కాల్ స్కీం కింద రైతులకు రూ. 50,000

కమలాపూర్, ప్రభాత వార్త:
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కమలాపూర్ రైతుల కోసం ప్రత్యేక స్కీం తో ముందుకు వచ్చిందని, ఇందులో వారికి 50వేల రూపాయలు అందిస్తోందని, మీరు వ్యవసాయం కాకుండా వ్యక్తిగత అవసరాలను తీర్చుకోవడానికి కూడా ఈ డబ్బును ఉపయోగించవచ్చు అని బ్యాంక్ మేనేజర్ అన్నారు. కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ అవగాహన కల్పించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రైతుల కోసం కిసాన్ తత్కాల్ లోన్ స్కీమ్ ని ప్రారంభించిందని, దీని కింద డబ్బు రైతుల ఖాతాలో జమ అవుతుందని, ప్రతి రైతు అవసరాలను తీర్చేందుకు కిసాన్ తత్కాల్ లోన్ పథకాన్ని తీసుకొచ్చినట్లు బ్యాంక్ మేనేజర్ తెలిపారు. ఈ పథకం కింద వ్యవసాయం లేదా గృహావసరాల కోసం లోన్ తీసుకోవచ్చని, ఎలాంటి అవసరాలను తీర్చుకోవడానికైనా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని, యూనియన్ బ్యాంక్ కిసాన్ తత్కాల్ లోన్ స్కీమ్ ప్రయోజనాన్ని పొందడానికి మీరు వ్యవసాయం చేస్తున్న రైతు అయి ఉండాలి లేదా వ్యవసాయ భూమి కౌలుదారు అయి ఉండాలి, రుణగ్రహీత తప్పనిసరిగా వ్యవసాయదారుడై ఉండాలని, బ్యాంక్ ప్రకారం ఇప్పటికే కిసాన్ క్రెడిట్ కార్డు కలిగి ఉన్న రైతులు లేదా రైతు సమూహాలకు మాత్రమే ఈ లోన్ మంజూరు చేస్తారని అన్నారు. అంతేకాకుండా గత రెండేళ్ళ బ్యాంక్ రికార్డులను సక్రమంగా కలిగి



ఉండాలని, కిసాన్ తత్కాల్ లోన్ స్కీమ్ కింద వారి ప్రస్తుత రుణ పరిమితిలో 50 శాతం వరకు రుణాలు ఇస్తారని, గరిష్ట పరిమితి రూ. 50వేలు అని, ఈ పథకం కింద పొందిన రుణ మొత్తాన్ని చెల్లించడానికి 5 సంవత్సరాల సమయం ఇస్తారని అన్నారు. రుణ వాయిదాలు కూడా సులువుగా ఉండటం వల్ల తిరిగి చెల్లించడంలో ఎలాంటి ఇబ్బంది ఉండదని, రైతులు ఈ రుణం తీసుకోవడానికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కమలాపూర్ శాఖను సందర్శించి దరఖాస్తు చేసుకోవచ్చని బ్యాంక్ మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ కె. సోమ్లు, టి. సౌమ్య, బ్యాంక్ సిబ్బంది అఖిల్, రైతులు, పాక కుమారస్వామి, చంద్రశేఖర్, రాజయ్య, తిరుపతి రెడ్డి, శ్రీకాంత్, తిరుపతి, బాబు, ఓదెలు, రమేష్, సతీష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

జమ్మికుంట, ప్రభాత వార్త:
తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కెటి సంజీవ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ అధ్యక్షులు ఊకంటి మల్లాచారి ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కెటి సంజీవ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర యువత కో ఆర్డినేటర్ అన్నం ప్రవీణ్ పాల్గొని మాట్లాడుతూ.... ఈనెల 27న జరగబోయే విజయ సంకల్ప మహా పాదయాత్రలో ప్రతి ఉద్యమకారుడు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఉద్యమకారుల హక్కులను చేర్చుకొని 250 గజాల స్థలాన్ని ఇవ్వడం కోసం ముందుకు వచ్చిందని కొనియాడారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం చిన్న చూపు చూసిందని, ఉద్యమకారులు జీవితాలను ఉద్యమసమయంలో పణంగా పెట్టారని, ఎంతో మంది తమ ప్రాణాలను, కుటుంబాలను వదిలి తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించారని గతాన్ని గుర్తు



చేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కెటి సంజీవ రెడ్డి, యువత రాష్ట్ర కో ఆర్డినేటర్ అన్నం ప్రవీణ్, ఊకంటి మల్లాచారి, నియోజకవర్గ అధ్యక్షులు పొట్లాల మల్లేష్, కందె మహేందర్, చింతల రాజిరెడ్డి, సంఘ గట్టయ్య, గురుకుంట్ల రాజీరు, గుడికందుల రాజయ్య, ఆరే రమేష్ రెడ్డి, గోశెట్టి సమ్మయ్య, నేరెళ్ళ కుమార్, లెంకలపల్లి శరత్ కుమార్, మద్దూరి శంకరయ్య, రావుల రాజాబాబు, అంజన్న, పోదేటి అనిల్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ యూనివర్సిటీ క్రాస్ కంట్రీ ఛాంపియన్ పోటీలో విజేత రష్మిత

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:
ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రాస్‌కంట్రీ ఛాంపియన్ షిప్ క్రీడల్లో హుజూరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన నల్లగొండ రష్మిత విజేతగా నిలిచింది. బికాం మూడో సంవత్సరం చదువుతున్న రష్మిత ఇటీవల కర్ణాటక రాష్ట్రంలోని మంగళూరు యూనివర్సిటీలో జరిగిన ఇంటర్ యూనివర్సిటీ క్రాస్‌కంట్రీ ఛాంపియన్ షిప్ పోటీల్లో శాతవాహన యూనివర్సిటీ నుండి 10 కిలోమీటర్ల పోటీల్లో పాల్గొని విజయం సాధించింది. కాగా శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపక బృందం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా దేవి, కళాశాల క్రీడా సమన్వయకర్త మంగమ్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మల్లారెడ్డి, అకడామిక్ సమన్వయకర్త లింగారెడ్డి, ఐక్యూఏసి సమన్వయ కర్త డాక్టర్ రేణుక, అధ్యాపకులు డాక్టర్ మైపాల్ రెడ్డి, డాక్టర్ ఓదెలు, డాక్టర్ యూన్సీ, డాక్టర్ సమలత, డాక్టర్ వి. స్వరూప రాణి, రమ, పల్లవి, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.




# యాంటీ బయోటిక్స్ అతిగా వాడొద్దు

## హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:
యాంటీ బయోటిక్స్ అతిగా వాడొద్దని హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి ప్రజలకు సూచించారు. జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాపక్కపల్లి గ్రామంలో డాక్టర్ రాజేశ్ కుమార్ ఆధ్వర్యంలో యాంటీ మైక్రో బయల్ రెసిస్టెన్స్ (ఎయంఆర్) వీక్ క్యాంపెయిన్ పై 5వ రోజులో భాగంగా గ్రామస్తులకు, గ్రామపంచాయతీ సిబ్బందికి, అంగన్‌వాడీ టీచర్ లకి, పాఠశాల ఉపాధ్యాయులకి, ఆరోగ్యమహిళా కార్యకర్తలకి, ఆశ కార్యకర్తలకి, గ్రామంలోని యువజనులకి, ఉపాధి హామీ సిబ్బందికి హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనవసర యాంటీ బయోటిక్స్ వాడొద్దని, యాంటీ బయోటిక్స్ అతిగ వినియోగించడం వల్ల కలిగే అనర్థాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్యులు సూచించిన మందులనే వాడాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. టిబి వ్యాధి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ సదానందం, రమ, ఏఎన్ఎం లక్ష్మి, ఆశా కార్యకర్త, గ్రామస్తులు పాల్గొన్నారు.






# సెల్‌ఫోన్ వల్ల కలిగే లాభ, నష్టాలను వివరించిన మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు సెల్‌ఫోన్ వాడడం వల్ల కలిగే లాభాలు, నష్టాల గురించి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వివరంగా చెప్పారు. పిల్లలు ఎక్కువగా ఫోన్ కి బానిస కావడం వల్ల అనేక రోగాల బారిన పడుతున్నారని, బయట ప్రపంచంతో సంబంధం లేకుండా ఉన్నారని తెలిపారు. సెల్‌ఫోన్ వాడడం వల్ల ముఖ్యంగా కంటి జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థినీలు ప్రతిభ, జ్యోష్ణవి, కీర్తి, కీర్తన, ఎస్. కీర్తి, రక్షిత, షీబాతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ లో విద్యా విషయక పరిశీలన

జమ్మికుంట, ప్రభాత వార్త:



శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం విద్యా విషయక పరిశీలన చేశారు. సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరీంనగర్ విభాగ్ అకాడమిక్ ఇంచార్జీ కాటమ రవీందర్, విభాగ్ కార్యదర్శి దేవేందర్ విద్యా విషయక పరిశీలన చేశారు. అనంతరం ఆచార్యులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల ఈవి బైక్ ను ప్రారంభించిన తిప్పారపు సంపత్

జమ్మికుంట, ప్రభాత వార్త:
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో జాన్ శంకర్ యజమాన్యంలో ఎండిడబ్ల్యూ ఈవి జెఎస్ బైక్ షోరూం లో నూతన వికలాంగుల బైక్ ను ఎస్‌సి డిపార్ట్‌మెంట్ ఆఫ్ అట్రాసిటిజెన్ రాష్ట్ర కన్వీనర్ తిప్పారపు సంపత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం జమ్మికుంట పట్టణ మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, డైరెక్టర్లు శ్రీకాంత్, రాజ్ కుమార్, పాస్టర్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవోపేతంగా గోదావరి హారతి మహోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త.



అంతర్గాం మండలం గోలివాడ వద్ద గోదావరి నది మాతకు మహాహారతి కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకట రమణ మాట్లాడారు. ముఖ్య అతిథిగా శ్రీశ్రీ సాయిరెడ్డి స్వామిజీ ఆశిష్ పాల్గొని ప్రసంగించారు. గోదావరి హారతి కార్యక్రమాన్ని 2012వ సంవత్సరంలో ధర్మపురిలో ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. అర్చకులు నరసింహ చారి, రామాచారి గోదావరి నది పూజ గావించిన అనంతరం నదీదమ తల్లికి నక్షత్ర హారతి, కర్పూర హారతి, దూప హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోదావరి హారతి ఉత్సవ సమితి సభ్యులు కంద లోకనాదం, మాడ ప్రభాకర్ రెడ్డి, తమ్మినవేని మల్లేష్, బిజెపి నాయకులు బాణాల స్వామి, బూడగుంట సుభాష్, హరీష్, పెద్దపల్లి గంగారాం, కుంబాల రాజు, తుంగపిండి కొండయ్య, దారవేణి పరమేష్, తమనవేణి స్వరూప, దారవేణి సునీత, రాజేశ్వరీ, రాజమణి, సుజాత, రాధా, పుష్పలత, విజయలక్ష్మి, వనిత తదితరులున్నారు.

# గాయత్రి విద్యార్థినులకు ప్రశంసాపత్రాలు అందజేసిన సీఐ

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త. :

ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ డైమండ్ జూబ్లీ వేడుకలలో భాగంగా తెలంగాణ స్టేట్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 9 నుండి 11 వరకు హైదరాబాద్ లో నిర్వహించిన స్టేట్ మినీ జంబోరి లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా నికేతన్ కి చెందిన 9 వ తరగతి విద్యార్థినులు గైడ్స్ చంద్రకారి లయవర్ధిని, పొలవేని విష్ణుప్రియ లు పాల్గొని ప్రశంసా పత్రాలు పొందినట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో బాల్యం నుండే సేవా గుణాన్ని, దేశ భక్తిని పెంపొందించాలనే ఒక మంచి ఆశయంతో మా పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మేము ఆశించిన దాని కన్నా ఎక్కువ సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ గా తమ పేర్లను నమోదు చేసుకొని పలు సందర్భాలలో తమ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రశంసా పత్రాలు సాధించిన ఇరువురు గైడ్స్ ని,



గైడ్ కెప్టెన్ స్రవంతి లను పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. ప్రవీణ్ కుమార్ అభినందించి, వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ పాల్గొన్నారు.

# సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



కార్మికుల సమస్యల పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 24 నుంచి డిసెంబర్ 10 వరకు చేపట్టే ఆందోళన కార్యక్రమాలను జయ ప్రదం చేయాలని ప్రగతి శీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ పిలుపునిచ్చారు. యూనియన్ ఆధ్వర్యంలో ఆర్జీ 1 డివిజన్‌లోని పవర్ హౌస్ కాలనీ సివిక్ జోన్‌లో శుక్రవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని, పెనాల్టీలు రద్దు చేయాలని, ఖాళీగా ఉన్న క్వార్టర్లను కాంట్రాక్టు కార్మికులకు కేటాయించాలని, తదితర సమస్యల పరిష్కారానికి ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 24 నుంచి 30 వరకు వినతి పత్రాలు ఇవ్వడం, డిసెంబర్ 1 నుంచి 5వ తేదీ వరకు కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వడం, 5 నుంచి 10 వరకు జిఎం పిఓ కార్యాలయం ముందు ధర్నాలు జరిపి వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సాయి, హరి, సంపత్, శేఖర్, కొమురయ్య, లక్ష్మి, మీనా పోచమ్మ, దీక్ష కుమారి, స్వరూప, రాజేశ్వరీ తదితరులున్నారు.

# రాజ్యాంగ ఆమోద సభలకు ఆహ్వానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 26 నుంచి డిసెంబర్ 6 వరకు జరుగనున్న భారత రాజ్యాంగ ఆమోద సభలకు నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్‌ను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. అదేవిధంగా రామగుండం కమిషనరేట్‌లో మంచిర్యాల ఎసిపి ఆర్.ప్రకాష్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, గాలిపల్లి రాజేష్, కొంకటి సిద్ధార్థ ఉన్నారు.

# విశ్వభారతి విద్యార్థుల ప్రతిభ

గోదావరిఖని, ప్రభాతవార్త.



చెకుముకి మండల స్థాయి పోటీల్లో ఎన్టీపీసీలోని విశ్వభారతి విద్యార్థులు ప్రతిభ చాటారు. గోదావరిఖని గాంధీ పార్క్ పాఠశాలలో ఉమ్మడి రామగుండం జన విజ్ఞాన వేదిక, చెకుముకి కన్వీనర్ గద్దె శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. 120 మందికి పైగా విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల విభాగం నుంచి ఎన్టీపీసీ జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు ఎస్.ఏలిజ, యు.అభిరామ్, పి.సాత్విక, ప్రైవేట్ పాఠశాల విభాగం నుంచి విశ్వభారతి హైస్కూల్ విద్యార్థులు వి.చరణ్, జె.వెంకట నారాయణ రావు, జె.మేఘన ప్రతిభ కనబరిచి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విశ్వ భారతి విద్యా సంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, హెడ్ మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

## పెద్దపల్లి వార్త

# జిల్లా ఏడి సురేష్ కుమార్‌కు ఘన సన్మానం


జూలపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కు విచ్చేసి నూతన బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఏడి నరేష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన ముదిరాజ్ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో జూలపల్లి ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు జెట్టి సతీష్, వడకాపూర్ ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు కనకట్ల స్వామి, కోశాధికారి తీగల రమేష్, డైరెక్టర్ జెట్టి రాజయ్య. పాల్గొన్నారు.

# భగవద్గీత కంఠస్థ పోటీలను విజయవంతం చేయాలి

పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:



భగవద్గీత కంఠస్థ పోటీలను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సత్యం పిలుపునిచ్చారు. డిసెంబర్ 2న జరగబోవు శ్రీమద్భగవద్గీత శ్లోక కంఠస్థ పోటలలో పాల్గొనాలన్నారు. హిందువులు తమ జీవితంలో ఒక్కసారైనా భగవద్గీతని ఖచ్చితంగా చదవాలన్నారు. మానవ జీవన విధానమును తెలియజేసే భగవద్గీతను పఠనం చేయడం వల్ల జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, సమస్యలను ఎదిరించి జీవనం కొనసాగించేలా భగవద్గీత మార్గదర్శనం చేస్తుందన్నారు. ముఖ్యంగా పిల్లలకు భగవద్గీతని నేర్పించాల్సిన అవసరం ప్రస్తుత సమాజంలో ఉన్నదని, అందుకోసమే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సత్యం తెలిపారు. జిల్లాస్థాయి భగవద్గీత పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం, ప్రశంసాపత్రం అందించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

# అంగరంగ వైభవంగా శివుడికి రుద్రాభిషేకం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలోని సాంబశివ ఆలయంలో శుక్రవారం శివునికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం శివునికి అన్న ప్రసాదం తయారుచేసి నైవేద్యం చేసి మొక్కులు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద్ వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పారువెల్ల రమేష్ మాట్లాడుతూ గత 45 ఏళ్ల నుంచి అత్యంత వైభవంగా కార్తీక మాసం సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్తీక మాసం సందర్భంగా దీపోత్సవంతో పాటు పలు రకాల కార్యక్రమాలను నిర్వహించామన్నారు. పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లు పల్ల మురళి, అల్లంకి సత్యనారా యణ, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, భక్తులు పాల్గొన్నారు

# 55వ వార్షిక రక్షణ పక్షోత్సవాలపై కన్వీనర్స్ సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

55వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు 2023కు సంబంధించిన కన్వీనర్ సమావేశం రెస్క్యూ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం జరిగింది. జిఎం సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డిఎంఎస్, సౌత్ సెంట్రల్ జోన్ రీజియన్ 2 ఎన్.నాగేశ్వర రావు, తనిఖీ టీం కన్వీనర్స్, ఏరియా రక్షణాధికారులు పాల్గొన్నారు. సింగరేణి గనులలో, ఇతర డిపార్ట్‌మెంట్లలో భద్రత అవగాహన పెంపొందించడం, ప్రమాదాలు తగ్గించడం, భద్రత, ఆరోగ్య భద్రత అలవాట్లు మొదలైన వాటిపై అవగాహన కల్పించి, చట్టసంబంధమైన మార్పులు, వాటిపై అవగాహన కల్పించారు. ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య, జిఎం రక్షణ బిపిఎ రీజియన్ కె.రఘు కుమార్, జిఎం రక్షణ రామగుండం రీజియన్ కెహెచ్ఎన్ గుప్తా తదితరులున్నారు.

# బ్యాంకులో రుణం తీసుకునే సమయంలో ప్రమాద బీమా చేయించాలి

..యూనియన్ బ్యాంక్ డీజీఎం డి. అపర్ణ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త** బ్యాంకులో వ్యవసాయ పంట రుణాలు , మహిళా సంఘాల రుణాలు ఇతర రుణాలు తీసుకునే సమయంలో ప్రతి ఖాత ధారుడు ప్రమాద బీమా పథకాన్ని తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ రీజియన్, డీజీఎం డి. అపర్ణ రెడ్డి అన్నారు మేరకు చొప్పదండి యూనియన్ బ్యాంకు ను వారు సందర్శించి ప్రమాద బీమా చెక్కును అందజేసి మాట్లాడారు ప్రమాద బీమా ఉండడం వల్ల రుణం తీసుకున్న ఖాతాధారుడు ప్రమాదవశాత్తు మృతి చెందిన, క్రిటికల్ ఇల్నెస్ ప్రమాద బీమా పథకం కింద ఐదు లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. చొప్పదండి మండలం భూపాలపట్టం గ్రామానికి చెందిన మునిగాల దేవవరం అనే రైతు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చొప్పదండి 2 బ్రాంచ్ లో వ్యవసాయ దీర్ఘకాలిక రుణం కింద రూ. 8 లక్షల రుణం తీసుకున్నారనిరుణం తీసుకున్న రైతు దేవవారం పక్షవాతం బారిన పడడంతోఆ రైతు కుబ్యాంకులో వ్యవసాయ దీర్ఘకాలిక రుణం తీసుకోవడంతోపాటు కేర్ హెల్త్ ఇన్స్యూరెన్స్ లో ప్రమాద బీమా కింద ప్రీమియం చెల్లించి ఉన్నందున బ్యాంకు వారు పూర్తి వివరాలను సేకరించి దేవవరాం కుటుంబానికి 10 లక్షల క్రిటికల్ ఇల్నెస్ బీమా మంజూరు చేశామన్నారు రైతు కుటుంబానికి క్రిటికల్ ఇల్నెస్ బీమా కింద మంజూరు అయిన పది లక్షల చెక్కును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ రీజినల్ మేనేజర్ డి అపర్ణ రెడ్డి , స్థానిక బ్యాంకు మేనేజర్ శివ తేజ , రాము , కేర్ హెల్త్ ఇన్స్యూరెన్స్ మేనేజర్ ఈరు రాజు చొప్పదండి బ్రాంచ్లో అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు పలువురు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి నెట్ బాల్, సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త



ఈనెల 23వ తేదీ నుండి వరంగల్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ నెట్ బాల్ ఛాంపియన్ షిప్ వండర్ 17 విభాగంలో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు చొప్పదండి పట్టణంలోని హరి కిషన్ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాల విద్యార్థులు బి అరవింద్, కే యశ్వంత్, బి వైష్ణవి (పదవ తరగతి) కె .అంజలి (9వ తరగతి) రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెదక్ లోనిర్వహించే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్స్ అండర్ 15 విభాగంలో ఛాంపియన్ షిప్ లో పాల్గొనే కరీంనగర్ జిల్లా జట్టుకు జి రామ్ చరణ్ (9వ తరగతి )జి కుశాల్ సాయి( 8వ తరగతి) ఎంపికైనారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు. వీరు కరీంనగర్ జిల్లాస్థాయి నెట్ బాల్ ,సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలో పాల్గొనే విద్యార్థులను , వీరి కి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కే. కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలో రాణించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు ,విద్యార్థులు క్రీడాకారులను అభినందించారు.

## ఆర్నకొండ గ్రామంలో కుల వివక్ష

సత్యనారాయణ స్వామి వ్రతానికి రానని చెప్పిన అయ్యగారు

..దళితుని ఇంట్లో నిలిచిపోయిన సత్యనారాయణ వ్రతం

..మానసికంగా కృంగిపోయిన కుటుంబ సభ్యుల

**చొప్పదండి ప్రభాతవార్త** మానవుడు ఆధునిక సాంకేతిక కాలంలో పరిగెడుతూ అందరూ సమానమేనని సమాజంలో అసమానతలు లేవని పేర్కొంటున్న సమాజంలో ఇంకా కుల వివక్షత కొనసాగుతూనే ఉంది దళితులను ఇప్పటికీ అంటరాని వారిగా ఈ సమాజం చూస్తూనే ఉంది అంటరాని నిర్మూలన కోసం ప్రతి నెలలో పౌర హక్కుల దినోత్సవం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజల్లో అగ్రకులాల్లో ఎలాంటి మార్పులు రావడం లేదు అని చెప్పడానికి ఇది ఒక నిదర్శనంగా చెప్పవచ్చు కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన ఒక దళిత కుటుంబం ఈనెల 23న శనివారం రోజున సత్యనారాయణ వ్రతం చేయించుకునేందుకు ఒక అయ్యగారును మాట్లాడుకున్నారు కానీ సదరు అయ్యగారు ఇంత కట్నం గా ఇస్తే వస్తా అని చెప్పారు సదరు అయ్యగారితో దళిత కుటుంబీకులు తామడిగింది ఇస్తామని తమ ఇంట్లో సత్యనారాయణ వ్రత కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరుకున్నారు ఈ నేపథ్యంలో అదే గ్రామంలో ఒక గుడిలో అయ్యగారు గా పూజలు చేస్తున్న పూజారిని ఫలనా వారికి సత్యనారాయణ వ్రతం చేస్తున్నాను వారి ఏ కులం అని అడిగారు.వారి ఇంటికి సత్యనారాయణ వ్రతం చేయడానికి ఒప్పుకున్నానని చెప్పడంతో వారు దళిత కుటుంబానికి చెందిన వారిని చెప్పడంతో పాటు వారికి ఆ పూజలు చేయకూడదని చెప్పడంతో శనివారం రోజు నిర్వహించే సత్యనారాయణ వ్రతం పూజలు అర్థాంతంగా నిలిచిపోయాయి ఆ కుటుంబ సభ్యులుశనివారం రోజున తమ ఇంట్లో సత్యనారాయణ వ్రతము ఉందని కుటుంబ బంధువులకు స్నేహితులకు మిత్రులకు చెప్పుకున్నారు ఈ వ్రతము కుల వివక్షతతో అర్థాంతంగా రద్దు కావడంతో వారు మానసికందోళనకు చెందుతున్నారు ఇంకా ఈ కులం పిశాచి అగ్రవర్ణాలలో కొనసాగుతూ ఉండడంతో గ్రామంలోని దళిత యువకులంతా కుల బాంధవులంతా ఏకమవుతున్నారు తమకు న్యాయం చేయాలని అడిగేందుకు సిద్ధమవుతున్నారు. దీనిపై కఠిన చర్యలు తీసుకొని తమ ఆత్మ గౌరవాన్ని కాపాడాలని దళిత కుటుంబాల వారు ప్రభుత్వాన్ని పోలీసులను కోరుతున్నారు సదరు దళిత బాధితుడు తనకు న్యాయం చేయాలని ఆర్నకొండగ్రామానికి సంబంధించిన సోషల్ మీడియాలో పోస్టులు చేయడం తో దళితులంతా ఏకమవుతున్నారు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## కేడీసీసీ బ్యాంకులో డిపాజిట్ చేయండి..అత్యదిక వడ్డి పొందండి..!



**రామగిరి ప్రభాతవార్త** కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ లో డిపాజిట్ల పై అత్యధిక వడ్డీ రేట్లను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోగలరని సెంటినరి కాలనీ (రత్నాపూర్) బ్యాంక్ మేనేజర్ ఎల్.గాంధీ నాయక్ కోరారు. రామగిరి మండలం ఆదివారంపేట గ్రామంలో ఇంటింటికి వెళ్ళి ఫిక్సడ్ డిపాజిట్ల పై వస్తున్న వడ్డీ శాతం గురించి అవగాహన కల్పించారు. సీనియర్ సిటిజన్ లకు 8.10 శాతం, 7.6 . వడ్డి బ్యాంకు కల్పిస్తున్నట్లు తెలియజేశారు. బ్యాంకు యందు లాకర్ సౌకర్యం, బంగారు ఆభరణముల పైన 5000/ గ్రాముకు ఋణమును, గృహనిర్మాణ రుణం, కొనుగోలు కొరకు రుణం, విద్యా ఋణములు, వ్యవసాయ ఋణములు, వ్యవసాయే తర ఋణములు ఈ బ్యాంక్ ద్వారా ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. ఖాతాదారులందరూ ఫోన్ పే గూగుల్ పే కే డి సి సి అప్లికేషన్ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. వినియోగదారులు బ్యాంకు సమయంలో ఈ సెల్ నెంబర్: 9121014904 కు ఫోన్ చేస్తే అన్ని వివరాలు అందించబడతాయి అన్నారు.

## రెండు రోజులపాటు స్పెషల్ సమ్మరీ విజన్



**రామగిరి ప్రభాతవార్త** కమాన్ పూర్ మండలంలోని ఓటర్ నమోదుకు రెండు రోజులపాటు స్పెషల్ సమ్మరీ విజన్ ఏర్పాటు చేస్తున్నట్లు తహసిల్దార్ వాసంతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని రెవెన్యూ డివిజన్ అధికారి ఆదేశానుసారం 23వ తేదీ మరియు 24వ తేదీ శని, ఆదివారాల్లో రెండు రోజులపాటు ఓటర్ ప్రత్యేక నమోదు కార్యక్రమం (స్పెషల్ కాంపెన్) నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.18 సంవత్సరాలు నిండిన వారు నూతన ఓటరుగా నమోదు చేసుకోవుటకు ఫారం ఆరు ద్వారా దరఖాస్తు సమర్పించాలని ఆమె పేర్కొన్నారు. ఓటర్ కార్డు నందు ఏదైనా తప్పులు ఉన్నట్లయితే ఫారం నెంబర్ యాడ్ ద్వారా దరఖాస్తు సమర్పించాలి అని అన్నారు .ఓటర్ లిస్ట్ నందు మరణించిన, ఊరు వదిలి వెళ్ళిన, పెళ్లి అయిన వారు ఫారం నెంబర్ 7 ద్వారా ఆర్జీ సమర్పించాలని కోరారు. రెండు రోజులపాటు ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేశారు.

# చొప్పదండి వార్త




## ధాన్యం కొనుగోలను పరిశీలించిన ఎస్సై

ప్రభాతవార్త చొప్పదండి



**చొప్పదండి** పట్టణంలోని జువ్వాడి చొక్కా రావు వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలను ఎస్సై గొల్లపల్లి అనూష పరిశీలించారు ఈ మేరకు పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్ ఉషా తో ధాన్యం కొనుగోలను పరిశీలించి రైతులతో కొనుగోలుదారులతో మాట్లాడారు తూకంలో ఎలాంటి వ్యత్యాసాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొని రావాలని కోరారు ఎలాంటి అవకతవకలు జరిగిన సహించేది లేదని హెచ్చరించారు రైతులకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు

## మాలల సింహగర్జన సభ కరపత్రిక ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి మండల కేంద్రంలో మాలల సింహ గర్జన సభ కరపత్రాన్ని మాల సంఘం నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాల మహానాడు మండల శాఖ అధ్యక్షులు కొనమల చంద్రయ్య చొప్పదండి మాల సంఘం అధ్యక్షులు గొలుపెల్లి మోహన్లు మాట్లాడుతూ డిసెంబర్ 1న హైదరాబాదులో మాలల సింహగర్జనను నిర్వహిస్తున్నా మని మండలంలోని అన్ని గ్రామాల నుండి గడపగడపకు మాలలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు మాలలు ఉప కులాలు సంఘటితమయ్యే సమయం ఆసన్నమైందని చొప్పదండి మండలం నుండి 5వేలకు పైగా జనం మాలల సింహ గర్జనకు తరలిరావాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ మాల సంఘ నాయకులు చొప్పదండి పట్టణ మాల సంఘ నాయకులు సభ్యులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ

చొప్పదండి ప్రభాతవార్త మండలం పరిధిలోనిలోని వెదురుగట్ట అంగన్వాడీ కేంద్రం లో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు ఈ కార్యక్రమం లో పోషకాహార ప్రాముఖ్యత పోషకాహార లోపం తో వున్నా పిల్లల గురించి కిషోర బాలికల రక్త హీనత గురించి ఆరోగ్య మహిళా ప్రోగ్రాం మొబైల్ వాడకం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ప్రి స్కూల్ విద్య చైల్డ్ హెల్ప్ లైన్ మహిళా హెల్ప్ లైన్ వృద్ధుల హెల్ప్ లైన్ గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టుసి డి పి ఓ కస్తూరి సూపర్ వైజర్స్ శశి కుమారి రమాదేవి మహిళా సాధికారిక జెండర్ స్పెషలిస్ట్ శైలజ ఏఎన్ఎంలక్ష్మి అంగన్వాడీ టీచర్స్ రమ లక్ష్మి నర్సమ్మ రామాలక్ష్మి ఆశ తల్లులు పాల్గొన్నారు



# హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

**-హమాలీ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగమంటి**

కోనరావుపేట ప్రభాత వార్త

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. కోనరావుపేట మండలం కొండాపూర్ లో కార్మికులతో కలిసి మాట్లాడుతూ జిల్లాలో హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో గత ప్రభుత్వం, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందాయన్నారు. గత పది సంవత్సరాల క్రితం హమాలీ కార్మికులకు తాడు మామూలు లారీల యజమానులు ఇచ్చేవారని. ఇప్పుడు తాడు మామూలు ఇవ్వకుండా కార్మికుల పొట్ట కొడుతున్నారని. తాడు మామూలు రేట్లు పెంచమని అడిగితే వలస కార్మికులను తీసుకువచ్చి స్థానిక హమాలీ కార్మికులకు పని లేకుండా చేయడం. దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇప్పటికైనా హమాలీ కార్మికులతాడు మామూలు రేట్లు పెంచమని అడిగితే వలస కార్మికులను తీసుకువచ్చి స్థానిక హమాలీ కార్మికులకు పని లేకుండా చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇప్పటికైనా హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, అదేవిధంగా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, తాడు మామూలు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకుఅనుగుణంగా హమాలీ రేట్లు కూడా పెంచాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, జిల్లాలో ఉన్న హమాలీల సమస్యల పరిష్కారం కోసం పోరాటం. చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో అంకుష్, నరేష్, రాములు, రాజు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడకు చేరిన ప్రజా పాలన కళాయాత్ర

వేములవాడ, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారెంటీలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ప్రజా పాలన కళా యాత్ర శుక్రవారం వేములవాడకు చేరింది. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్, టెంపుల్ ఏరియా, కోరుట్ల బస్టాండ్ వద్ద కళాకారులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరుగ్యారెంటీలపై ఆటపాటతో తెలియజేశారు. ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథి కళాకారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎనుమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం దేవయ్య, గడ్డం శ్రీనివాస్, వంతడుపు గణేష్, గుగ్గిళ్ల పరశురాములు, పూడూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష తదితరులున్నారు.

## వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రొండి రాజు, వైస్ చైర్మన్‌గా కనికరపు రాకేష్

వేములవాడ, ప్రభాతవార్త.





వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రొండి రాజును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీ చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వు కావడంతో నాగయ్యపల్లి గ్రామానికి చెందిన రాజుకు పదవీ వరించింది. రాజు గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. వైస్ చైర్మన్‌గా కనికరపు రాకేష్,తోపాటు 12 మంది సభ్యులను నియమించారు. నూతన పాలక వర్గాని అభినందిస్తూ ఎమ్మెల్యే విప్ ఆది శ్రీనివాస్ శుభా కాంక్షలు తెలియజేశారు.

## అత్యవసర నిర్వహణ పనుల నిమిత్తం బావుపేట రైల్వే గేటు మూసివేత

కమలాపూర్, ప్రభాత వార్త:

బావుపేట వద్ద ఉన్న రైల్వే గేట్ ను అత్యవసర నిర్వహణ పనుల కారణంగా రైల్వే గేట్ ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు సెక్షన్ సీనియర్ ఇంజనీర్, నార్త్, కాజీపేట ప్రకటించారు. ఉప్పల్, హసన్‌పర్తి రైల్వే స్టేషన్ ల మధ్య ఉన్న లెవల్ క్రాసింగ్ గేట్ నెం. 09 నవంబర్ 23 నుండి 26 వరకు మూసివేయబడుతుందని అన్నారు. మూసివేతతో కమలాపూర్, బావుపేట గ్రామాలను కలిపే రహదారి పై ప్రభావం పడనుంది. కమలాపూర్ నుండి బావుపేట మీదుగా హసన్‌పర్తి, హన్మకొండ కు వెళ్ళే ప్రయాణికులు ఈ సమయంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్ళాలని సూచించారు. ప్రయాణికులు గమనించి సహకరించాలని కాజీపేట నార్త్ సెక్షన్ సీనియర్ ఇంజనీర్ కోరారు.

## ఎన్గల్ ప్రభుత్వ పాఠశాలకు వాటర్ కూలర్ అందజేత

చందుర్తి, నవంబర్ 22 ప్రభాతవార్త :



చందుర్తి మండలం ఎన్గల్ జిల్లా పరిషత్ పాఠశాలకు వేములవాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగి మారెల్లి విక్రమ్ కుమార్ రెడ్డి సుమారు 30,000/ విలువైన వాటర్ కూలర్ ను శుక్రవారం విద్యార్థుల తాగునీటి కోసంఅందజేశారు, విద్యార్థులకు వాటర్ కూలర్ ను అందజేసిన విక్రమ్ కుమార్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు, ఈ కార్యక్రమంలో పాఠశా ల ప్రధానోపాధ్యాయురాలు శీలం సునీతారాణి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దర్ర గోదావరి, పాఠశాల సలహాదారులు గడ్డం దేవయ్య ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రం కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీరాముల నరేందర్, ప్యారం లక్ష్మీనారాయణ, ఎడ్ల కృష్ణ చైతన్య, ఐలవేణి సుస్మిత, కట్టుపల్లి ఉదయభాస్కర్, చిలుముల కవిత, వీరగోని చైతన్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్

చందుర్తి, నవంబర్ 22 ప్రభాతవార్త :



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన మ్యాదరి లస్మవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించారు, అలాగే కట్టలింగంపేట గ్రామానికి చెందిన బైరినేని అంజన్ రావుకు మోకాలు శస్త్ర చికిత్స జరగగా వారిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించారు, అలాగే లింగంపేట గ్రామానికి చెందిన ఈగ లచ్చయ్యకు వైద్య చికిత్స కోసం 2,50,000 ఎల్ఓసిని అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, గొట్టె రుక్మిణి, రఘుపతి, నాగిరెడ్డి, బాణాల గంగారెడ్డి, సత్తిరెడ్డి, నాగే శం, కరీం, దేవరాజు, లక్ష్మారెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మేడిపల్లి, ప్రభాతవార్త

మండలంలోని కట్లకుంట గ్రామ శివారులోని వ్యవసాయ పొలాలలో గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు (40)సంవత్సరాలు చనిపోయి ఉన్నాడు. పంచాయితీ కార్యదర్శి నల్ల ఆదిరెడ్డి సిబ్బందితో కలిసి మృతదేహాన్ని జగిత్యాలలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుని వివరాలు తెలియదంలేదని, వ్యక్తి సమాచారం తెలిసినట్లయితే ఎస్సై శ్యామ్ రాజ్‌కు సమాచారం అందజేయాలని సూచించారు.

# వేములవాడ వార్త

## రాజన్న ఆలయ ఉద్యోగులకు పదోన్నతులు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న పోతారం శ్రీనివాస్, వై.శివ కుమార్, నీలి సుశీల్ కుమార్, తాళ్లపల్లి అజయ్ కుమార్‌లు జూనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి పొందారు. ఖాళీ అయిన జూనియర్ అసిస్టెంట్ పోస్టుల్లో వారికి పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు శుక్రవారం ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి వారికి పదోన్నతి ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రావణ్, పర్యవేక్షకులు పూజిత, సీనియర్ అసిస్టెంట్ పురాణం వంశీ మోహన్ తదితరులున్నారు.

## రాజన్న చెంత భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, తలనీలాలు సమర్పించారు. కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకొని, గండా దీపంలో నూనె పోసి క్యూలైన్ ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన ద్వారం రావి చెట్టు వద్ద మహిళలు భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించారు. స్వామివారి దర్శనానికి రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## రాజన్న సేవలో సింగర్ మధుప్రియ

వేములవాడ, ప్రభాతవార్త.





దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శుక్రవారం ప్రముఖ గాయని మధుప్రియ దర్శించు కున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ఉన్నారు.

# మంథని మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి మంత్రి శ్రీధర్ బాబు హామీ

**జిల్లా మత్స్య పారిశ్రామిక డైరెక్టర్ క్రాంతి కుమార్**

మంథని,ప్రభాతవార్త:



మంథని ప్రాంతంలోని మత్స్య కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చినట్లు మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్, మంథని మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు పోతరావేన క్రాంతికుమార్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ లోని బోయిన్ పేట ప్రాంతానికి సంబంధించిన మత్స్యకారుల పలు సమస్యల పై హైదరాబాద్ లోని మంత్రి కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబు కలిసి మత్స్య కార్మిక సమస్యల పైన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికంగా మత్స్యకారులకు కావలసిన సదుపాయాలు వాటితోపాటు చేప పిల్లలు సరైన సమయంలో అందేలాగా లేనియెడల నగదు బదిలీ కార్యక్రమం చేపట్టే విధంగా చేయాలని అత్యధికంగా గోదావరి నది పరివాహక ప్రాంతం ఉన్న మంథని నియోజకవర్గం లో చేపల పెంపకం మరియు చేపల ఆధారిత పరిశ్రమల విషయమై ఆలోచించాలని విన్నవించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ విషయంలో మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి మంథని నియోజకవర్గంలో మత్స్య పారిశ్రామిక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి తన వంతు సహాయం చేస్తూ ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి తో చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు అని తెలిపారు పెద్దపెల్లి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గా పార్టీలకు అతీతంగా క్రాంతి చేస్తున్న సేవల విషయమై మంత్రి శ్రీధర్ బాబు అభినందించడని ఆయన అన్నారు. ఇలాగే మత్స్యకారుల సమస్యలను పరిష్కరించే దిశగా ఇంకా బలంగా తయారు కావాలని సూచించడనీ ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్బని సమ్మయ్య,పోతరవేని అర్జున్, పోలు కనక రాజ్,డిష్ రాజు,బొజ్జ శ్రీను,జడిగల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



మంథని వార్త

## ఏరియాలో ఖాళీల భర్తీ కోసం రాత పరీక్ష నిర్వహణ

రామగిరి ప్రభాతవార్త :



సింగరేణి రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ఖాళీగా ఉన్న 2సర్వే మజ్దూర్, 4డంప్ మెన్‌ట్రిప్ మెన్, 4ఆఫీస్ అటెండెంట్ పోస్టుల భర్తీ కోసం శుక్రవారం నాడు సెక్యూరిటీ విభాగం రీడింగ్ హాలులో అంతర్గత అభ్యర్థులకు రాత పరీక్షను నిర్వహించడం జరిగినది. ఈ భర్తీలో భాగంగా సర్వే మజ్దూర్ పోస్టుల కొరకు 13 మంది , డంప్ మెన్‌ట్రిప్ మెన్ పోస్టుల కొరకు 6 మంది, ఆఫీస్ అటెండెంట్ పోస్టుల కొరకు ఒక్కరు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, మొత్తం 18 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరైనారు. పరీక్షల నిర్వహణను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు పరీక్ష కేంద్రాన్ని సందర్శించి, పర్యవేక్షించారు. ఈ పరీక్షల ఫలితాలను బుధవారం సాయంత్రం ప్రకటించి, జీ.యం. కార్యాలయం నందు గల నోటీసు బోర్డులో అభ్యర్థులకు అందుబాటులో ఉంచుతారు.ఇట్టి నిర్వహణలో పరీక్షల కన్వీనర్, ఎస్వోటుజియం జి.రఘుపతి, ఓ.సి1 ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, డి.జి.యం. కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సర్వే విభాగాధిపతి డి.జనార్దన్ రెడ్డి, డి.పి.ఎం. గుర్రం శ్రీహరి, సీనియర్ పర్సనల్ అధికారులు మతీన్ హుస్సేన్, రాజేశం, పర్సనల్, సెక్యూరిటీ విభాగాల సిబ్బంది, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**- రెవెన్యూ అదనపు కలెక్టర్ డి.వేణు**

ముత్తారం, ప్రభాతవార్త.



వరి ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ డి.వేణు అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని మచ్చుపేట, మైదంబండ, కేశనపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేసి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆర్ఐ శ్రీధర్, సిసి తిరుపతి, నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఇపి ఆపరేటర్లకు పదోన్నతి కల్పించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 3 ఏరియాలో పని చేస్తున్న ఈపి ఆపరేటర్లకు పదోన్నతులు కల్పించాలని ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఈపి ఆపరేటర్లతో నల్లబ్యాడ్జీలు ధరించి నిరస వ్యక్తం చేశారు. అనంతరం ఓసిపి 1 గని మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. పదోన్నతుల విషయంలో యాజమాన్యం జాప్యం చేస్తున్నందుకు వెంటనే అర్హులైన డిగ్రేడ్‌లో ఉన్న ఈపి ఆపరేటర్లకు పరీక్షలు నిర్వహించి సి గ్రేడ్ పదోన్నతి ఇవ్వాలని, అలాగే బి నుంచి ఎ గ్రేడ్‌కు పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోకల ప్రవీణ్ రెడ్డి, మజార్, జహీర్, రాజన్న, వినయ్, దిలీప్ తదితరులున్నారు.

## ఆర్జీ 2 ఏరియాను సందర్శించిన జిఎం సెక్యూరిటీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియాను జిఎం సెక్యూరిటీ సిహెచ్.లక్ష్మినారాయణ సందర్శించారు. ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 స్టోర్స్, ఏరియా స్టోర్స్, ఏరియా వర్క్‌షాప్ డ్యూటీ పోస్టులను, సెక్యూరిటీ పోస్టులను పరిశీలించి, పోస్టుల వద్ద ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓసిపి 3 వ్యూపాయింట్ ద్వారా సెక్యూరిటీ పాయింట్ ఆఫ్ వ్యూలో క్వారీని పరిశీలించారు. క్వారీ ఏరియాలో కేబుల్ దొంగల వల్ల ఉత్పత్తికి విఘాతం కలుగుతుందని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా జిఎం సెక్యూరిటీ సిహెచ్.లక్ష్మినారాయణను ఏరియా సెక్యూరిటీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్ఓటుజిఎం ఎం.రాముడు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఓసిపి 3 మేనేజర్ భారత్ కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ ఉన్నారు.

## రాజన్న ఆలయ ఉద్యోగి సుశీల్ కుమార్‌కు పదోన్నతి

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న నీలి సుశీల్ కుమార్ కు జూనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి కల్పిస్తూ రాజన్న ఆలయ కార్యనిర్వహణ అధికారి కె. వినోద్ రెడ్డి శుక్రవారం పదోన్నతి ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన సుశీల్ కు సహచర ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ బాయ్స్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఏ విధంగా అయిన మీరు మీ బ్యాంక్ ఖాతా నుంచి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సైబర్ క్రైమ్.జిఓవి.ఇన్‌కు గానీ, టోల్ ఫ్రీ నెంబర్ 1930, 100లకు ఫోన్ చేసి పోలీసుల సేవలను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర కమిటీ కార్యదర్శిగా రామారావు

రామగిరి ప్రభాతవార్త



ఐఎన్టీయూసీ యూనియన్ ఇటీవల ప్రకటించిన సెంట్రల్ కమిటీలో ఆర్ జి త్రీ ఏరియా నుండి ప్రస్తుతం జియం కమిటీ మెంబర్ గా కొనసాగుతున్న ఎల్లంకి రామారావు ను కేంద్ర కమిటీ కార్యదర్శిగా నియమించారు.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.తన నియామకం పట్ల రామారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత అప్పజెప్పినందుకు ఐఎన్టియుసి యూనియన్ మరియు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలుపుతూ అదేవిధంగా కార్మికుల హక్కుల కోసం నిరంతరం కష్టపడతానని ఈ సందర్భంగా తెలిపారు. రామారావును ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శిగా నియమించిన,సహకరించిన జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఐటీ,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్,ఐఎన్టియుసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్స్ నరసింహారెడ్డి, ధర్మపురి, ఆర్ జి త్రి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## చెడిపోయిన రోడ్లను మరమ్మత్తు చేయించాలని జిఎం కు వినతిపత్రం

రామగిరి ప్రభాతవార్త ఆర్జి త్రీ ఏరియా లోని సెంటినరీ కాలనీ,పన్నూరు పరిసర ప్రాంతాల్లో అభివృద్ధితోపాటు,చెడిపోయిన రోడ్లను మరమ్మత్తులు చేయాలని కోరుతూ పన్నూరు తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ పటేల్ ఆర్ జి త్రి జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఓసిపి2 ప్రాజెక్టు కార్యాలయం పక్కనుండి శ్రీలంక క్వార్టర్స్ వరకు ఇంతకుముందు వేసిన రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారడంతో ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిందని, అదేవిధంగా ఆర్జీ3 ఏరియా లోని గి2 ,జోన్1, జోన్2 మరియు శ్రీలంక క్వార్టర్స్ లలో ఉన్న అన్ని రోడ్లకు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.చేతి సుధాకర్, తాటి సతీష్ ,మోత్కూరు వెంకటేష్ ,అజయ్ ,సిద్ధం బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం సెంటినరీ కాలని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 202425 సంవత్సరానికి గాను చేయవలసిన కార్యక్రమాల గురించి లయన్స్ క్లబ్ రీజినల్ చైర్ పర్సన్ సంపత్ రావు ,జోన్ చైర్ పర్సన్ రాజేందర్ ఆధ్వర్యంలో చర్చించారు. . అనంతరం వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సామాజిక సేవలో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తూ, పేదవారికి సహాయం చేయడంలో ఎప్పుడు ముందుంటుందని, సామాజిక సేవలలో పాల్గొనేవారు సంప్రదించాలని,అలాగే నూతన సభ్యత్వ నమోదు శుక్ర వారం ప్రారంభించగా గుండ శ్రీనివాస్,శ్రీపాద రావు ,గొర్రె కొమరయ్య యాదవ్,బుదర్తి బుచ్చయ్య,ఆరెల్లి కొమురయ్య సభ్యత్వం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్, కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి,డైరెక్టర్స్ గంట వెంకటరమణ రెడ్డి,శరణ్య మారుతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నియామకం

కోనరావుపేట, ప్రభాతవార్త:

కోనరావుపేట మండలం నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని శుక్రవారం ప్రకటించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా కచ్చకాయ ఎల్లయ్య,వైస్ చైర్మన్ గా తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్ లు గా వెంగలి వెంకటేశ్వర్లు,ముత్యాల శ్రీనివాస్ రెడ్డి,సాసాల మల్లేశం, మాందాల లింబయ్య, అప్పాల నాగభూషణం, నాయిని ప్రభాకర్ రెడ్డి, ఇస్లావత్ వాల్యా, మహమ్మద్ అజీమ్ పాషా, గొట్టిపర్తి లత,మ్యాకల ప్రభాకర్, ఉప్పల రాజేందర్, బాసెట్టి నాగరాజు లను నియమించినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# కాపర్ వైర్ల దొంగలు...రైతుల బెంబేలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

రైతులు పంట చేతికి వచ్చి వరిధాన్యం అమ్మే పనిలో ఉండగా కరెంటు మోటార్ల వద్దకు రైతులు రావడం లేదని గమనించిన దొంగలు మోటార్ల వద్ద ఉన్న కాపర్ వైర్లను ఎత్తుకెల్లిన సంఘటన గొల్లపల్లి మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని వెంగళాపూర్ గ్రామంలో రైతులు పొలాల వద్ద మోటార్లకు ఉన్న కాపర్ వైర్లను దొంగలు ఎత్తుకెల్లిన సంఘటనలతో రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోతుంది. ఈ సంఘటన చూస్తే దొంగలు కొత్త పంతా ఎంచుకున్నారని అనిపిస్తుంది. పంటను కోసి వరిధాన్యాన్ని అమ్మటానికి రైతులు కొనుగోలు కేంద్రాలకు వెళ్లగా పొలాల వైపు రైతులు రావడం లేదని గమనించిన దొంగలు ఇదే అదునుగా మోటార్ల నుండి విద్యుత్ స్థంభం వరకు ఉన్న కాపర్ వైర్లను, ఫీజులు తొలగించి ఎత్తుకెల్లారు. సుమారు 20 మంది రైతులకు చెందిన మోటార్ల వద్ద కాపర్ వైరును దొంగలించినట్లు రైతులు తెలిపారు. ధాన్యం అమ్ముకొని తిరిగి మళ్లీ పొలం పనులు చేపట్టి నారుమడులు దున్నడం, ఇతర పనులు చేయడానికి రైతులు పొలాల వద్దకు వెళ్లగా మోటార్లకు ఉండాల్సిన వైరు లేకపోవడంతో దొంగలు ఎత్తుకెల్లారని గ్రహించారు. విద్యుత్ స్థంభం నుండి మోటార్ వరకు 15 నుండి 30 మీటర్ల వైరు ఉంటుందని వైరు దొంగతనం చేయడం వల్ల ఒక్కో రైతుకు రూ.5 వేల వరకు నష్టం జరిగిందని రైతులు తెలిపారు. గతంలో పొలాల వద్ద మోటార్లు ఎత్తుకెల్లిన సంఘటనలు ఉన్నాయని ఇప్పుడు దొంగలు కొత్త పంథా ఎంచుకొని కాపర్ వైర్లను దొంగిలిస్తున్నారని దాంతో ఒక్కో రైతు ఐదు వేల రూపాయలు వరకు నూతన వైర్లు తెచ్చుకోవాల్సి వస్తుందని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రైతులు నష్టపోకుండా దొంగలను పట్టుకోని పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



### కాపర్ వైరు దొంగలు ఎత్తుకెళ్లారు

**- మేడిపల్లి శంకరయ్య,రైతు**

పొలం వద్ద కొయ్యలు కాల్చి నారు మడులు సిద్దం చేసుకొని తిరిగి పొలం పనులు ప్రారం భిద్దామని పొలం వద్దకు వెళ్లేసరికి మోటార్‌కు ఉండాల్సిన వైరు లేకపోవడం గమనించాను. స్టార్ట ర్ వద్ద నుండి మోటార్ వరకు ఉండాల్సిన కాపర్‌వైరు దొంగలు ఎత్తుకెళ్లారు. వైరు ఎత్తుకెళ్ల డంతో సుమారు రూ.5 వేల వరకు నష్టం జరిగింది.

### మోటారు స్టార్ట్ చేద్దామంటే కరెంటు వైరు లేదు

**- వనపర్తి ప్రసాద్,రైతు**



నారు మడి దున్నిన రోజు మోటారు నడిపించాను. తిరిగి పొలం వద్దకు గురువారం వెళ్లి మోటారు స్టార్ట్ చెద్దామని వెళ్లేసరికి కరెంటు వైరు లేదు. స్థంభం కాడి మోటారు వరకు ఉన్న వైరును, ఫీజులు తొలగించి దొంగలు ఎత్తుకెళ్లారు. విద్యుత్ స్థంభం నుండి మోటార్ వరకు సుమారు 15 మీటర్ల కాపర్‌వైర్‌ను ఎత్తుకెళ్లారు.

## బాధ్యతలు స్వీకరించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్రవంతి

రామగిరి ప్రభాతవార్త:



కమాన్పూర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజకట్ల స్రవంతి శుక్రవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన గౌతం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కు బదిలీ అయ్యారు. దీంతో స్రవంతిని కమాన్ పూర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు. దీంతో ఆమె శుక్రవారం జాయినింగ్ లెటర్ ను తహసిల్దార్ స్రవంతికి అందజేసి బాధ్యతలను స్వీకరించారు. అలాగే రామగిరి మండలంలో పనిచేస్తున్న రెవెన్యూ ఇన్స స్పెక్టర్ నిహారిక ను పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## నేడు డయల్ యువర్ డిఎం

మంథని ప్రభాతవార్త:



మంథని ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన అదేవిధంగా సలహాలు సూచనలపై నేడు డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిఎం రాజశేఖరం తెలిపారు. 23 శనివారం ఉదయం 11.00 గంటలకు మంథని డిపో నందు డయల్ యువర్ డీఎం కార్యక్రమం కలదు. కావున ప్రజలు ఎవరైనా తమ తమ ప్రజా రవాణా ఇబ్బందులు మరియు సూచనలను ఈ క్రింది 7382825923 నంబర్ కి కాల్ చేసి తెలియజేయాలని కోరారు. .ఈ సదవకాశాన్ని మంథని పట్టణ పరిసర గ్రామ ప్రజలు వినియోగించుకోగలరు.

## ఓటరు ప్రత్యేక నమోదును సద్వినియోగం చేసుకోవాలి

ఓదెల ప్రభాత వార్త.



స్పెషల్ కాంపెయిన్ డే సందర్భంగా 01.01.2025 నాటికీ 18 సం. రాలు నిండిన యువతి యువకులకు కొత్త ఓటరు నమోదు మరియు సవరణ, మార్పులు చేసుకొనుటకు అవకాశం ఉందని ఓదెల మండల తహసిల్దార్ బి యాకన్న తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని పురస్కరించుకొని మీ మీ గ్రామములోని బూత్ లెవెల్ అధికారులు తేది. 23.11.2024 శనివారం మరియు తేది. 24.11.2024 అదివారం రెండు రోజులు ఓటరు ప్రత్యేక నమోదు కార్యక్రమం సందర్భంగా మీరు మీకు సంబందిత పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని కావున ఇట్టి అవకాశన్ని సంద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ బి యాకన్నా తెలిపారు.

## మధ్యాహ్న బోజనం పరిశీలన

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండలంలోని కస్తూరిభా పాఠశాలలో శుక్రవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ అదేశానుసారం తహసీల్దార్ రవీంధర్ మధ్యాహ్న బోజనాన్ని పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మీనాక్షి, ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు ఉనా న్నరు.

## మానేరు నదిపై ప్లైఓవర్ బ్రిడ్జికి కృషి చేయాలని మంత్రి బండి సంజయ్ కు వినతి

ఓదెల ప్రభాత వార్త.

పెద్దపల్లి జిల్లా లోని పరిసర ప్రాంత ప్రజల సౌకర్యం కొరకు అదేవిధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిసర ప్రాంత ప్రజల సౌకర్యం కొరకు ఓదెల మండలంలోని కనగర్తి నుండి మల్లారెడ్డి వెళ్లే రహదారి కొరకు మానేరు నదిపై ప్లైఓవర్ బ్రిడ్జి మంజూరుకు కృషి చేయాలని కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కు వినతి పత్రం అందజేసిన మడక మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషర ప్రాంత ప్రజలకు రవాణాకు సౌకర్యం ఉంటుంది కావున కనగర్తి వద్ద మానేరు నదిపై ప్లైఓవర్ బ్రిడ్జి మంజూరు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని మంత్రి బండి సంజయ్ ను కోరినారు

## దీపావళి బోనస్ పై కార్మికుల్లో అయోమయం

పాలకుర్తి ప్రభాతవార్త.



చాలా సంవత్సరాల తర్వాత దీపావళి బోనస్ పై కేశోరామ్ సిమెంట్ కంపెనీలో తలెత్తిన వివాదం కార్మికుల్లో అయోమయం నెలకొన్నది. ఈ విషయంలో గుర్తింపు కార్మిక సంఘం ,కాంట్రాక్టు కార్మిక సంఘం ఎవరికి వారే తమదైన పద్ధతిలో బోనస్ పై పోరాటం చేస్తూ ఉండడం పై కార్మికుల్లో గందరగోళం నెలకొన్నది. కొత్త యాజమాన్యం కంపెనీ బాధ్యతలు చేపట్టిన తర్వాత బోనస్ విషయంలో వివాదం తలెత్తింది. ఈ వివాదం చాలా సంవత్సరాల తర్వాత చోటు చేసుకోవడం దీనికి రెండు కార్మిక సంఘాలు కలిసి పోరాటం చేయకపోవడంతో కార్మికులు ఏం జరుగుతుందోనని వేచి చూస్తున్నారు. రెండు కార్మిక సంఘాలు అటు గుర్తింపు కార్మిక సంఘం ఇటు కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాజీ లేకుండా బోనస్ విషయంలో తమదైన పద్ధతిలో పోరాటం చేస్తున్నప్పటికీ యాజమాన్యం మాత్రం తన విధానం ప్రకారం ముందుకు సాగుతూ ఉండడం గమనార్హం. లాభనష్టాలతో బేరీజు లేకుండా ప్రతి సంవత్సరం యాజమాన్యం 50 వేల పైచిలుకు రూపాయలు దీపావళి బోనస్ పేరుతో కార్మికులకు ఇవ్వటం ఆనవాయితీగా వస్తుంది. అయితే ప్రస్తుత కంపెనీని కొత్త యాజమాన్యం "టేకోవర్"చేసిన తర్వాత పాత విధానానికి స్వస్తి చెప్పడం జరిగింది. లాభనష్టాల సూత్రం ఆధారంగా యాజమాన్యం బోనస్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొంటుంది. మొదటి విడతలో 16,800 అటు గుర్తింపు సంఘం కార్మికులఇటు కాంట్రాక్టు సంఘం కార్మికుల బ్యాంకు ఖాతాల్లో వేయడం జరిగింది. ఇది అన్యాయం పాత పద్ధతి ప్రకారం ఇవ్వాలని గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి తన సహచర కార్మిక సంఘం నాయకులతో కలిసి రిలే నిరాహార దీక్షలు చేశారు. ఆయన రిలే నిరాహార దీక్షలు చేస్తున్న క్రమంలో కంపెనీ అధికారులు దీక్ష శిబిరాన్ని సందర్శించి మెరుగైన బోనస్ ఇస్తామని హామీ ఇస్తూనే మరో పదహారువేల 500 రూపాయలను పర్మనెంటకార్మికుల ఖాతాలో వేయడం జరిగింది. దీనిపై కార్మికుల్లో ,యూనియన్ నాయకుల్లో ఆగ్రహం వ్యక్తం అవుతుంది. ఒకవైపు తాము మెరుగైన బోనస్ కొరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుంటుంటే యాజమాన్యం అవేమీ పట్టించుకోకుండా దీక్ష విరమించాలని కోరుతూనే రెండో విడత చెప్పా చేయకుండా వేయడంపై అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇక కాంటాక్ట్ కార్మిక సంఘం నాయకులు కూడా యాజమాన్యం వైఖరిని నిరసిస్తూ యూనియన్ అధ్యక్షుడు కౌశికహరి నాయకత్వంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. గతంలో ఇచ్చిన మాదిరిగానే తమ కార్మికులకు బోనస్ ఇవ్వాలని కౌశిక హరి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కానీ యాజమాన్యం వైఖరిలో మార్పు లేకపోవడంతో కాంటాక్ట్ కార్మిక సంఘం కూడా టూల్ డౌన్ కు పిలుపునిచ్చింది. గత మూడు నాలుగు రోజుల నుండి కాంట్రాక్ట్ కార్మికులు టూల్ డౌన్ చేస్తున్నప్పటికీ కూడా ఇంకా సమస్య కొలిక్కి రావటం లేదు. దీంతో శుక్రవారం కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశిక్ హరి కార్మికులతో కంపెనీ ఆవరణలో సమావేశాన్ని నిర్వహించారు . సోమవారం నుండి ఆయన సమ్మెకు పిలుపునిచ్చారు. రెండు కార్మిక సంఘాలు బోనస్ విషయంలో తమదైన పోరాటం చేస్తుండడంతో రామగుండం కార్మిక క్షేత్రంలో చర్చనీయాంశంగా మారింది. సోమవారం నుండి బోనస్ వివాదం కంపెనీలోమరింత ముదిరి అవకాశాలు ఉన్నాయి.

## నిరంతర సేవా పరుడు సువర్ణ లక్ష్మణ్‌రావు మృతి

మంథని ప్రభాతవార్త:



నిరంతర సేవపరునిగా, అందరితో కలుపుగోలుగా ఉండే సీతారామ సేవా సదన్ శాశ్వత గౌరవ అధ్యక్షుడు సువర్ణ లక్ష్మణ్‌రావు శుక్రవారం ఉదయం కన్నుమూశారు. మంథనిలో 2001 సంవత్సరంలో స్థాపించిన శ్రీ సీతారామ సేవా సదన్ కు 17 సంవత్సరాల పాటు అధ్యక్షుడిగా సేవలు అందించారు. గతంలో వెటర్నరీ డాక్టర్ గా, మంథని బిడిఓ గా పని చేసిన లక్ష్మణ్‌రావు అందరితో కలుపుకోరుగా ఉండేవారని, 15 సంవత్సరాలు స్థానిక శ్రీ సీతారామ సేవా సదన్ అధ్యక్షునిగా సేవలందించి మా అందరికీ ఆదర్శప్రాయుడయ్యారని ప్రస్తుత అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది కర్నె హరిబాబు తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మరణం తీరని లోటని సీతారామ సేవాసగా నిర్వాహకులు కేవీఎల్ ఎన్ హరిబాబు, కొల్లారపు శ్రీనివాస్, దుద్దిల్ల గణపతి, పల్లి ప్రహ్లోద్, మహావాది విశ్వనాథం అన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి

రామగిరి ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాటల రూపంలో ప్రజలకు వివరించారు. శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి పెద్దపల్లి జిల్లా కళాకారులచే ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా కళాయాత్ర కమాన్ పూర్ మండలంలోని గుండారం, గొల్లపల్లి, నాగారం, గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన ప్రవేశపెట్టిన గ్యారంటీలు మరియు ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల పైన ప్రజలకు పాటల మాటల రూపంలో కళా ప్రదర్శనల ద్వారా ప్రచార వాహనములో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఈనెల 19 నుండి డిసెంబర్ 7 వరకు ప్రతిరోజు రోజుకు మూడు గ్రామాల చొప్పున సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా వ్యాప్తంగా కళా ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు రచయిత గాయకులు దయా నర్సింగ్, టీం లీడర్ ఈదునూరి పద్మ ,జనగామ రాజనర్సు ,కోండ్ర వెంకన్న గౌడ్, సాన గుండా రవీందర్, జిన్నా రమ, దీకొండ శ్రావణ్ ,మంథని స్పందన , జెన్నీ శ్వేత ,ఉప్పు స్పందన పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో ధాన్యం డబ్బులు అందేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**24 గంటల వ్యవధిలో ట్రక్ షీట్ జనరేట్ చేయాలి**

**కల్వచర్ల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

రామగిరి ప్రభాతవార్త : రైతుల వద్ద నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన డబ్బులు సకాలంలో రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హ ర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలం కల్వచర్ల లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం రిజిస్టర్ లను పరిశీలించారు.కోనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులతో ఎన్ని ఎకరాలలో పంట సాగు చేశారు, ఎంత దిగుమతి వచ్చింది, కోనుగోలు కేంద్రాలకు పంట తెచ్చి ఎన్ని రోజులు అవుతుంది, తేమ శాతం ఎంత ఉంది, టార్పాలిన్ కవర్లు ఇస్తున్నారా మొదలగు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం 24 గంటలు వ్యవధిలో ట్రక్ షీట్ జనరేట్ చేయాలని అన్నారు. రైతులకు ధాన్యం డబ్బులు సకాలంలో అందేలా చూడాలని అన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రత్యేకంగా క్వింటాళ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, ఇది ప్రత్యేకంగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం అమ్మే సమయంలో రైతులు సమర్పించిన బ్యాంకు ఖాతాల్లో బోనస్ డబ్బులు పడ్తాయని అన్నారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. 17 శాతం తేమ రాగానే వడ్లకు కాంటా వేయాలని, కోనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి మండల తహసిల్దార్ రామచందర్ రావు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులలో ఆత్మ విశ్వాసం పెంపొందించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులలో ఉపాధ్యాయులు ఆత్మవిశ్వాసం పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పాలకుర్తి, ఎలిగేడు మండలాల ఉపాధ్యాయులతో నిర్వహించిన కాఫీ విత్ టీచర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించే ఉపాధ్యాయులు ప్రశంసనీయులని కలెక్టర్ అన్నారు. బాగా పని చేసే ఉపాధ్యాయులకు, సిబ్బందికి జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, జిల్లా అకాడమిక్ పిఎం షేక్, ఉపాధ్యాయులు తదితరులున్నారు.



# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే ఆసుపత్రులు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు నడిపించాలని, లేని పక్షంలో ఆ ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హుజురాబాద్ డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు హెచ్చరించారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని సూపర్ బజార్ రోడ్డులో గల పలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా ఆసుపత్రుల్లో వచ్చే డాక్టర్లు ఎవరు, వారి సర్టిఫికేట్లు, వారికి ఆసుపత్రికి జరిగిన ఒప్పంద పత్రాల విషయాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో మెడికల్ షాప్ ఉంటే దాని ఆసుపత్రుల ముందు తనిఖీలు చేశారు. పలు ఆసుపత్రుల ముందు అక్కడికి రానటువంటి డాక్టర్ల పేర్లు ఉండటాన్ని ఆయన తప్పుపట్టారు. వెంటనే ఆసుపత్రుల ముందు ఉన్న బోర్డులను తొలగించి కేవలం మీ ఆసుపత్రికి వచ్చే వైద్యుల పేర్లు ఉండే బోర్డులు మాత్రమే ప్రదర్శించాలని, లేని పక్షంలో ఆయా ఆసుపత్రుల పై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఆసుపత్రి ప్రారంభించాలంటే తప్పనిసరిగా వైద్య ఆరోగ్యశాఖ నుండి అనుమతి పొందాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ల్యాబ్ నిర్వహణ చేస్తున్న వారు అర్హులైన వారితోనే రక్త పరీక్ష, ఇతర పరీక్షలు చేయించాలని, లేని పక్షంలో యాజమాన్యం పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఒక పాలీ క్లినిక్ లో కాలం చెల్లిన ప్రెగ్నెన్సీ టెస్ట్ పరికరాలు ఉండటాన్ని ఆయన తీవ్రంగా పరిగణించి ఇలాంటివి ఎందుకు కలిగి ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే మరోసారి ఆసుపత్రుల తనిఖీకి రావడం జరుగుతుందని, అప్పటి వరకు లోపాలను మార్చుకోకపోతే కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రైవేట్ ఆసుపత్రులు అన్ని రిజిస్ట్రేషన్స్ చేయించుకోవాలని, డిఆర్ఏ చట్టం కింద ప్రతి ఒక్కరు రిజిస్ట్రేషన్ కొరకు అప్లై చేసుకోవాలని, లేని పక్షంలో కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, పలువురు సిబ్బంది ఉన్నారు.

## వ్యాపార అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**మంథనిప్రభాతవార్త:** స్వశక్తి మహిళా సంఘాల చే ఏర్పాటు చేసే వ్యాపారాల అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణంలోని ఏ.ఎల్.ఆర్ కన్వెన్షన్ హాల్ లో మహిళా సంఘాల తో వీహబ్ సీఈఓ పి.సీత , ఇతర ప్రతినిధులు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలకు వివిధ రంగాల్లో ఉన్న ప్రావీణ్యం, మహిళా సంఘాలకు ఉన్న అవసరాలు మొదలగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాల అవసరాలు తెలుసుకున్న వీహబ్ బృందాలు మరో వారం రోజుల్లో మరో సారి పర్యటించి ఒక్కొక్క సంఘంతో నేరుగా ఇంట్రాక్ట్ అవుతూ వ్యాపార అభివృద్ధికి పాటించాల్సిన సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తారని అన్నారు. మంథనిలోని మహిళా సంఘాలు ఆదర్శంగా నిలుస్తూ వ్యాపారాలు లాభసాటిగా చేయాలనే ఉద్దేశంతో వారికి అవసరమైన సహాయ సహకారాలు, మార్కెటింగ్ సౌకర్యం మొదలగు అంశాలలో శిక్షణ అందించేందుకు వీ హబ్ కృషి చేస్తుందని అన్నారు. వీహబ్ పోషకులు జహీద్ అక్తర్ షేక్, ముఖ్య సంపాదకులు సజ్జ ఉహ, సభ్యులు ప్రసన్న శ్రీరామ్ ,సాయిరాం, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్,
ఎడ్యుకేషన్, మున్సిపల్ కార్పొరేషన్,
అంతర్గాం, రామగుండం,
జ్యోతి నగర్ ఎన్టిపిసి, సింగరేణి ప్రతినిధి.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364